

16లో...

## విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి స్ఫూర్తి కార్యక్రమం

-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 22, డిసెంబర్ 2025 16 పేజీలు




# గళం విప్పిన.. అసమ్మతి దళం

**కొండా దంపతులు ఏ క్షణమైనా కాంగ్రెస్ పార్టీని వీడొచ్చు..**

- ఎ.ఐ.సి.సి, టి.పి.సి.సి ఆదేశాలు భహిష్కరించి సంకేతాలు ఇచ్చారు..
- రాత్రి బి ఫామ్స్ ఇచ్చి తెల్లారే సరికి పార్టీ మారడం వారికీ కొత్తేం కాదు..
- ఏ పార్టీలో ఉన్నా సపరేట్ వర్గ రాజకీయం చేయడం అలవాటే..
- తూర్పు నియోజకవర్గం వేదికగా గళం విప్పిన అసమ్మతి నేతలు..

వరంగల్ సిటీ డిసెంబర్ 21 ప్రభాతవార్త

వర్గ రాజకీయాలు చేసి రాత్రికి రాత్రే పార్టీలు మారడం కొండా దంపతులకు కొత్తేం కాదని వరంగల్ తూర్పు నియోజకవర్గం అసమ్మతి




2 లో..


2 లో..

# సిండికేటుగాళ్లు

- బెల్ట్ షాపుల్లో జోరుగా మద్యం అమ్మకాలు
- 24 గంటలు అధిక ధరలతో విక్రయం
- మత్తులో ఎక్సైజ్, పోలీస్ శాఖ

**భూపాలపల్లి (గణపురం), డిసెంబర్21,ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని గణపురం మండలంలో మందు ప్రియులను సిండికేటుగాళ్ల నిండా ముంచుతున్నారు. నిభందనల ప్రకారం పనిచేయాల్సిన వైన్స్ సమయానికి కన్నా ముందుకు మూసి వేసి అట్టి సరుకులను బెల్ట్ షాపులకు తరలించిఅధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం ధరలు పెంచి అమ్మకాలు చేస్తున్నా సంబందిత శాఖ మాత్రం ఎక్సైజ్‌శాఖ మామూళ్ల మత్తులో ఉంటుందనే ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్‌లో మాత్రం ఎంఆర్‌పి ధరలకు విక్రయిస్తున్నట్లు మాయలు చేస్తూ బెల్ట్‌లో మాత్రం అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా వైన్స్‌లో విక్రయించటం వలన పెద్దగా లాభం రావటం లేదనే సాకుతో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులకు మద్యంను అమ్మి సొమ్ము చేసుకుంటుండగా, బెల్ట్ షాపు వారు సైతం వారు




2 లో..

## మాజీ మావోయిస్టు..

# గాదె ఇన్నారెడ్డి అరెస్ట్

- అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు
- 14రోజుల రిమాండ్ విధింపు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొన్నారనే ఆరోపణలతో గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ అధికారులు ఆదివారం జనగామ జిల్లా జఫర్‌గడ్‌లోని అతడి నివాసంలో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ నిమిత్తం ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు, అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేశారన్న ఆరోపణలతో సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన్ను నాంపల్లిలోని ఎన్ఐఏ కోర్టులో హాజరుపర్చగా కోర్టు 14రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ను నగరంలోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా, ఇటీవల మరణించిన మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు గాదె ఇన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మావోయిస్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను ప్రేరేపించారనే ఆరోపణలతో గాదె ఇన్నయ్యను ఆదివారం అరెస్టు చేశారు. అదేవిధంగా ఉపా (యుఏపీఏ) చట్టం కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ అధికారులు తెలిపిన

## గళం విప్పిన అసమ్మతి దళం

(మొదటి పేజీ తరువాయి..)

నేతలు గళం విప్పారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కరాటే ప్రభాకర్ నివాసంలో తేనేటి విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, కార్పొరేటర్ శిరీష శ్రీమాన్, సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నారగోని స్వప్న, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేసించి కరాటే ప్రభాకర్ మాట్లాడుతూ నలభై ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకోసం ఎన్ని కష్టాలైన ఓర్చుకుని పనిచేస్తున్నాం. చిల్లర గాళ్లంటూ సీనియర్ల మనోభావాలను దెబ్బతీసిన మంత్రి మాటలు భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్సిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ అంటూ పార్టీలు మారి చిల్లర పనులు ఎవరు చేసారో తూర్పు ప్రజలకు తెలుసని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఇలాంటి తేనేటి విందులు పెట్టి సీనియర్లం ఒక్కటై పార్టీని గెలిపించింది మర్చిపోయారని గుర్తు చేశారు. అప్పుడు బిఆరెస్ అధికారపక్షం పై పోరాటం చేసి పార్టీ కార్యకర్తలను కాపాడుకున్నమని ఇప్పుడు స్వపక్షం నేతల నుండి పార్టీని కార్యకర్తలను కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అధికారం వచ్చాక కార్యకర్తలను, నాయకులను ఎన్ని సార్లు కలిసి కష్ట సుఖాలను అడిగి తెలుసు కున్నారో తూర్పు ప్రజలకు తెలుసని అన్నారు. కొండా దంపతులను కార్పొరేటర్లే కలవాలంటే ఓ మాజీ రౌడీ షీటర్ ను కలవాల్సి దౌర్భాగ్యం ఉందని అన్నారు. స్వంత పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి పార్టీ పరువును రోడ్డు కీడుస్తున్న ఘనత కొండా దంపతులకు అనుచరునికి దక్కిందని అన్నారు. రెండేళ్లుగా ఏ పదవి ఇవ్వకుండా అసలైన కార్యకర్తలను పక్కన పెట్టి తమాషా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో మంత్రి హోదాలో పార్టీకి ఎంత మెజార్టీ ఇచ్చారో ప్రజలకు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారి వచ్చినా అధిష్టానం ఆదేశాల మేరకు మిమ్మల్ని గెలిపించిన ఘనత సీనియర్లదేనని గుర్తుంచు కోవాలని అన్నారు. ఓ మాజీ రౌడీషీటర్ ఇంటి ముందు నిలబడి మా ఆత్మభిమానాన్ని చంపుకోలేమని తేల్చి చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా సపరేట్ వర్గ రాజకీయం చేయడం మీకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. అధిష్టానం వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులపై దృష్టి పెట్టి పార్టీని కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎ.ఐ.సి.సి, టి.పి.సి.సి పిలుపు మేరకు ధర్నాలో పాల్గొనకుండా భహిష్కరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నాయకులను అరెస్ట్ చేసి ఠాణాకు తరలిస్తే కనీసం పరామర్శించ డానికి కూడా రాలేదని అన్నారు. గతంలో అభ్యర్థులకు స్థానిక ఎన్నికల బిఫామ్స్ ఇచ్చి రాత్రికి రాత్రే బిఆరెస్ పార్టీలో చేరిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. కొండా దంపతులకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగే ఉద్దేశం లేదని ఎప్పుడైనా పార్టీ మారొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్త ఆంజనేయులు, పెండ్యాల స్వరాజ్, సింగారపు చిరంజీవి, ప్రశాంత్, వంశీ, జన్ను వేణు, తోట బాలరాజు, లక్ష్మీ మ్మనారాయణ, దేవుని రవి, గోరంటల రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిండికేటుగాళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

కొనుగోలు చేసిన ధరకు అదనంగా అమ్మకాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లుపెడుతున్నారు. ఈ విధంగా సిండికేట్‌కు తెరలేపి మద్యంను అక్రమ మార్గంలో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత పెద్ద ఎత్తున బాహటంగా బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా అదనపు రేట్లతో విక్రయాలు చేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మాకేంటి నెలసరి మాముళ్లు వస్తున్నాయంటూ ప్రేక్షక పాత్ర పోషించటం గమనార్హం. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం పరిధిలో నాలుగు వైన్స్‌కు టెండర్‌లు వేయగా గణపురంలో రెండు, చెల్పూర్, మంజూర్‌నగర్ సమీపంలో ఒక్కొక్కటి చొప్పున వైన్స్ నడుస్తున్నాయి. కాగా గణపురంలో డిసెంబర్ నుండి టెండర్ దక్కించుకున్న వైన్స్ యజమాని ఒకరు చక్రం తిప్పి నాలుగు దుకాణాలను సిండికేట్‌గా మార్చి దందాను కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ సిండికేట్, బెల్ట్ షాపుల విక్రయాలపై మద్యం ప్రియులు కన్నెర్ర చేస్తున్నారు.

**నెలసరి మామూళ్లు.....**

ప్రతి నెల ఎక్సైజ్, పోలీస్ శాఖకు మామూల్లు ఇవ్వాల్సి ఉండగా మరో దారి లేక ఇటువంటి కొత్త విధానంకు తెరలేపారనే ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్ షాపులను సమయానికి ముందే మూసి వేసి బెల్ట్ షాపులను మద్యం ప్రియులు వెళ్లే విధంగా నడుస్తున్నారు. పట్టణంలోని వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు చెందిన వారు మద్యంను ఎంఆర్‌పి ధర కన్నా క్వార్టర్‌కు రూ. 20, బీర్లకు 20 నుండి 30 చొప్పున అమ్మకాలు చేసి స్టాక్‌ను తరలిస్తున్నారు. బెల్ట్ షాపుల వారు వారు కొనుగోలు చేసిన ధర కన్నా అదనంగా క్వార్టర్, బీర్లకు రూ. 20, 30 చొప్పున మద్యం ప్రియుల నుండి ముక్కుపిండి వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. వైన్ షాపులలో బెల్ట్ షాపుల వారు కొనుగోలు చేసి విక్రయాలు చేయటం చట్టపరంగా తప్పని తెలిసినా సంబందిత శాఖ అధికారులు నెలసరి మామూళ్లు వస్తుండటంతో బెల్ట్ షాపుల నిరోదంకు చర్యలు తీసుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే.......**

భూపాలపల్లి జిల్లా పరిధిలోని గణపురం మండలంలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి. కిరాణం, పాన్‌షాప్‌లు, ఇతర దుకాణాల్లో సైతం మద్యం విక్రయాలను అడ్డుఅదుపు లేకుండా చేస్తున్నారు. ఆసుపత్రులు, స్కూల్స్, ఆలయాలు అనే తేడా లేకుండా బెల్ట్‌షాపులు నడిపిస్తున్నారు.

తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం బెల్ట్ షాపుల నిరోదకంకు చర్యలు తీసుకుంటుందని భావించినా అటు దిశగా ఎటువంటి చర్యలు లేకపోవటం మద్యం ప్రియులను మరింత ఆర్ధికంగా దోపిడికి గురవుతున్నారు. సిండికేట్ నుండి తీసుకున్న మద్యంను అధిక ధరలకు అమ్ముతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. సిండికేట్ వారు ఇదో రకం కొత్త తరహా దోపిడికి పాల్పడుతున్నా అడిగే నాధులు లేకుండా పోయారు. దీంతో బెల్ట్ షాపుల జోరు సాగుతున్నది.

ఇటువంటి అక్రమ వ్యాపారం సాగుతున్నా సంబందిత శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ప్రేక్షక పాత్ర పోషించటం పట్ల సర్వత్రా ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా కొద్ది రోజులు పట్టణంలోని వైన్స్‌లలో బీర్లను బెల్ట్ షాపులకు తరలించి కొరత ఉందని నో స్టాక్ బోర్డు పెట్టడం జరిగింది.

**ఇందుకు మాముళ్లే కారణమా...?**

ఇంత పెద్ద ఎత్తున బెల్ట్ షాపులలో అధిక ధరలతో అమ్మకాలు చేయటం, సిండికేట్ ఇష్టారాజ్యంగా నడుస్తుందంటే ఇందుకు ఆయా శాఖలకు నెలసరి మామూళ్లు ఇస్తున్నారనే నిజం కనబడుతున్నది. ప్రభుత్వ నిభందనల ప్రకారం నడవాల్సిన వైన్స్ అందుకు విరుద్దంగా నడవటం ఆయా శాఖలకు కనబడటం లేదా అనే ప్రశ్న తలేత్తుతున్నది.

నెలసరి జీతంతో పాటు అదనంగా మామూళ్లు వస్తున్నందున సంబందిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి తనిఖీలు మాత్రమే చేస్తూ సంబందిత శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

# మాజీ మావోయిస్టు గాదె ఇన్నారెడ్డి అరెస్ట్

వివరాల ప్రకారం.. గాదె ఇన్నయ్య ప్రసంగానికి సంబంధించిన వీడియో సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని, అంత్యక్రియల సభలో 150 నుంచి200 మంది ప్రజలు పాల్గొన్నారని, గాదె ఇన్నయ్య ప్రసంగం యూట్యూబ్లో రికార్డు చేయబడిందని, ఆయన చేసిన ప్రసంగం దేశానికి వ్యతిరేకంగా, సాయుధ తిరుగుబాటు కార్యకలాపాలను ప్రేరేపించడానికి ప్రయత్నించిన ట్లుగా ఉందని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. మావోయిస్టు నేత హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత గాదె ఇన్నయ్య ఛత్తీస్‌ఘడ్ వెళ్లారని, సుక్మా జిల్లా పువర్తిలో హిడ్మా తల్లిని కలిశారని, అక్కడున్న నేషనల్, స్టేట్ మీడియాతోపాటు యూట్యూబ్ ఛానళ్లతో హిడ్మా మరణంపై ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారని, ఈ సమయంలోనే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. అమిత్‌షా తీరును తప్పుబట్టారని, అదేవిధంగా ఇటీవల మరణించిన మరో మావోయిస్టు నేత కాతా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియలకు ఇన్నయ్య హాజరయ్యారని, ఈ సందర్భంగా మావోయి స్టులకు అనుకూలంగా వ్యాఖ్యలు చేశారని, ఈ నేపథ్యంలోనే ఆయనపై ఎన్ఐఏ ఫోకస్ పెట్టిందన్నారు. ఇప్పటికే చాలా సార్లు నోటీసులు పంపిందని, తాజాగా, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఉపా కేసు నమోదు చేసిందన్నారు. కాగా, ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో 200మంది అనాథ పిల్లలు ఆశ్రయం పొందుతున్నారు. అయితే మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తిచేస్తున్నారనే ఆరోపణలతో ఇన్నయ్యపై దృష్టిపెట్టిన కేంద్ర ప్రభుత్వం నేడు ఎన్ఐఏ అధికారులు గాదె ఇన్నయ్య ఇంట్లో సోదాలు చేసి అరెస్ట్‌చేశారు.





## క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహిధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

### ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ఈనెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని, సదస్సు నిర్వహించుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణకు, న్యాయవాదులకు, మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని,అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు ? ఆయన దేశానికి ఏం చేశాడు ? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని,అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు. రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం,కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి రాజ్యాంగ పుస్తకాలు అందించాలని నిర్దేశించుకున్నామని త్వరలో ఈకార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపికృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బీసీ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.నిరంజన్**

డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : డిసెంబర్ 23న హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం " రాష్ట్ర సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. నిరంజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 23. 12. 2025 నాడు ఉదయం: 9.30 గంటలకు, ఆర్.కన్వెన్షన్, డి మార్ట్ రెండవ అంతస్తులో, సంగీత్ నుండి క్లాక్ టవర్ రోడ్డులో సికింద్రాబాద్ యందు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశ ముఖ్య ఉద్దేశం ఈ క్రింది అంశాలపై చర్చించనున్నట్లు తెలియజేశారు. 1) ఆర్టీసీలో బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాలు 2) రాష్ట్ర మహాసభ విజయవంతం ఆర్థిక పరిస్థితి 3) మనకు రావాల్సిన హక్కులు ( జాయింట్ మీటింగ్ సంబంధించిన సర్క్యులర్), ఆర్టీసీ కళాభవన్ లో మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవాల గురించి, 4) బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీ లో చేర్పులు మార్పులు మరియు రాష్ట్ర క్యాలెండర్ 5) రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు 2017 కు సంబంధించి, 2021!!2025 పే స్కేల్స్, మహాలక్ష్మి స్కీమ్స్ వచ్చిన తర్వాత చిన్న చిన్న పొరపాట్లకు ఉద్యోగాలు కోల్పోయిన అందరికీ మళ్లీ ఉద్యోగంలో తీసుకోవాలి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి అనే అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది అని అన్నారు. ఈ ఐదు



అంశాలపై ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు చర్చ జరుగుతుందని, 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు మీటింగ్ కు విచ్చేసిన ప్రముఖుల సందేశం ఉంటుందని, మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.00 గంటల వరకు భోజన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున ప్రతి డిపో నుండి 15 నుండి 20 మంది వచ్చే విధంగా ముఖ్యమైన నాయకులు లీవులు పెట్టుకొని, కొంతమంది స్పెషల్ ఆఫ్ డ్యూటీలు చేసుకుని, మరియు ఆఫ్ లో ఉన్న వాళ్ళందరూ ఒక టీం గా ఏర్పడి రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి సమయానికి సభా స్థలానికి చేరుకోవాలి అని అన్నారు. ఇది కీలకమైన సమావేశం మీ అందరి అభిప్రాయాలు మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది. కావున సమయం వృధా చేయకుండా అనుకున్న టైం కు రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. నిరంజన్ విజ్ఞప్తి చేశారు.

# అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనం పట్టివేత

ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 21: మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు ఆదివారం ఉదయం అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఉదయం 6 గంటలకు ముళ్ల కట్ట వైపు నుండి ఒక బొలెరో ట్రాలీ వాహనం నెం .గిలీ04గిలీ7686 గల వాహనం రాగా ఆట్టి



వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో నాలుగు ఎద్దులు మూడు కోడెలు పరిమితికి మించి ఒకదానిపై ఒకటి ఎక్కించి, వాటికి నీరు, ఆహారం ఇవ్వకుండా తరలించుచుండగా పట్టుకొని పశువుల వ్యాపారైన ఎండి సమీర్, ట్రాలీ ఓనర్ తప్పట్ల రఘుపతి మరియు ట్రాలీ డ్రైవర్ బోడ అంజన్ కుమార్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రంగయపల్లిలో నెరవేరిన దశాబ్దాల కల

**బతుకమ్మ బండ కోసం ఎకరం భూమి విరాళం దాత లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి**

భీమదేవరపల్లి: డిసెంబర్ 21(ప్రభాత వార్త) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయపల్లి గ్రామ చరిత్రలో ఆదివారం ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది. ఆ గ్రామంలో గత అనేక ఏళ్లుగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. బతుకమ్మ పండుగ వస్తే చాలు, ఆడుకోవడానికి సరైన స్థలం లేక, వీధుల్లోనూ, ఇరుకైన ప్రదేశాల్లోనూ ఇబ్బందులు పడుతున్న మహిళల కష్టాలను చూసి చలించిన అదే గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, దాత లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. సుమారు 30 లక్షల రూపాయల విలువ చేసే తన సొంత ఎకరం భూమిని బతుకమ్మ బండ నిర్మాణం కోసం గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేసి తన జన్మభూమిపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు.గత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలోనే గ్రామాభివృద్ధిపై చర్చించేందుకు గ్రామస్తులందరూ సమావేశమైన తరుణంలో మహిళలు తమ చిరకాల వాంఛ అయిన బతుకమ్మ స్థలం గురించి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలోనే ఆయన స్పందిస్తూ, గ్రామానికి సర్పంచిగా మండల రజనీని గెలిపిస్తే, తన వంతు బాధ్యతగా



బతుకమ్మ బండకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఆయన మాటపై నమ్మకంతో మండల రజనీని భారీ మెజారిటీతో గెలిపించుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం, ఎన్నికల అనంతరం తన వాగ్దానాన్ని నెరవేరుస్తూ, విలువైన భూమిని పంచాయతీకి అప్పగించడమే కాకుండా, ఆ స్థల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.ఆదివారం నాడు గ్రామస్తుల సమక్షంలో బతుకమ్మ బండ స్థలం వద్ద అత్యంత వేడుకగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. స్వయంగా తిరుపతిరెడ్డి భూమిలోని పిచ్చి మొక్కలను తొలగించి, పనులను ప్రారంభించడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవు. కేవలం స్థలాన్ని ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, ఆ ఎకరం భూమిని సుందరీకరించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేలా తీర్చిదిద్దేందుకు మరో 10 లక్షల రూపాయలను తన సొంత నిధుల నుండి ఖర్చు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. రాబోయే బతుకమ్మ పండుగ నాటికి ఈ స్థలాన్ని ఒక అద్భుతమైన వేదికగా మార్చి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామం మీద ఉన్న గౌరవం ఇచ్చిన మాట మీద ఉన్న కట్టుబాటు తనను ఈ నిర్ణయం తీసుకునేలా చేశాయని తెలిపారు. గ్రామస్తులందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు వెళ్లాలని, అప్పుడే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో పని చేస్తూ రంగయపల్లిని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన అంతిమ లక్ష్యమని వివరించారు. తన సొంత ఊరి ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ బతుకమ్మ బండను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు.మరోవైపు తిరుపతిరెడ్డి ఈ గొప్ప కార్యానికి మహిళలు, పెద్దలు నీరాజనాలు పలుకుతున్నారు. వేల గొంతుకల విన్నపాన్ని ఆలకించి, కోట్లాది రూపాయల ఆస్తిని గ్రామానికి ధారపోసిన ఆయనను గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. గ్రామ పంచాయతీకి ఈ భూమిని అప్పగించడం ద్వారా భవిష్యత్తు తరాలకు కూడా ఒక గొప్ప ఆస్తిని అందించినట్లయిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల రజనీతో పాటు గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరుపతిరెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## చిట్యాల లో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఏపీ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆది వారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు .ఈ సందర్భంగా కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. అ నంతరం చిట్యాల మండల నాయకుడు ఉప్పుల తిరుపతి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కుమారుడిగా అంచలంచలుగా ఎదిగి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పొందారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి సేవలు రెండు రాష్ట్రాలకు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి లవన్ బాబు, చేరి వంశీకృష్ణ ,ఆకుల సన్నీ, పుల్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి ఓ ఎస్ డి శ్రీనివాసులు

భీమదేవరపల్లి:డిసెంబర్ 21 ( ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఓ ఎస్ డి శ్రీనివాసులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి మొక్కులు అప్పగించారు. శ్రీనివాసులు అమ్మ గారి ఇల్లు అయిన ముల్కనూర్ లోనే ఆయన చిన్నతనం నుండి ఉంటూ పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు. ముల్కనూర్ గ్రామం పై మమకారం పెంచుకున్న శ్రీనివాసులు ముల్కనూర్ గ్రామంలో ప్రజా గ్రంథాలయం ఏర్పాటులో తనవంతు ఎంతో కృషి చేశారు.వృత్తిరీత్యా హైదరాబాదులో ఉంటున్న ముల్కనూరు గ్రామం పై ఎనలేని అభిమానాన్ని చూపెడతారు . ఆదివారం నాడు కొత్తకొండలో తన ఇలవేల్పు దైవమైన వీరభద్ర స్వామి నీ కుటుంబ సమేతంగా సందర్శించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు, అర్చకులు రాజయ్య, రాంబాబు ఆధ్వర్యంలోని అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి , ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రంగయ్యపల్లి గ్రామ పాలకవర్గాన్ని అభినందించిన ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి:డిసెంబర్ 21(ప్రభాత వార్త)



మండలంలోని రంగయ్యపల్లి గ్రామ నూతన పాలకవర్గం ఆదివారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రవీణ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి నూతన సర్పంచ్ మండల రజిత మహేష్, ఉపసర్పంచ్ ఎలబోయిన రజిత శ్రీనివాస్, వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అభివృద్ధిలో గ్రామాన్ని ముందుంచాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

కాటారం వార్త

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ట్రైబల్ క్రీడాకారుడు ఎంపిక

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



గత నెల 28 నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగిన తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ యు/18 ఇయర్స్ బాయ్స్ ఖోఖో ఛాంపియన్ షిప్ 2025లో పెద్దపల్లి జిల్లా జట్టులో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు తరపున కాటారం గిరిజన గురుకుల బాలుర ఇంటర్ మీడియట్ విద్యార్థి వై.నిఖిల్ అత్యంత ప్రతిభ కనబర్చి ఈనెల 30 నుండి జనవరి 4 వరకు కర్ణాటకలో జరిగే జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పెద్దపల్లి జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.లక్ష్మణ్, వేల్పుల కుమార్ తెలిపారు. వీరి ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మాధవి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడి మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ప్రకటించారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన పంతకాని సడవలిని, ఉపసర్పంచ్ పంతకాని బానేష్‌లను ఆదివారం ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తీపి పంకాలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాటారం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు సాగించాలని వారు కోరారు.

## మిత్రుడి విజయం..స్నేహితుల సంబరం

**-కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డికి స్నేహితుల ఘన సన్మానం**

మహదేవపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ సర్పంచ్‌గా వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. కాగా గెలుపొందిన సర్పంచ్ మోహన్ రెడ్డి-వసంత దంపతులను ఆదివారం 1993లో శ్రీ చంద్ర మెమోరియల్ హైస్కూల్ రెడ్డి కాలనీ హన్మకొండలో చదివిన మిత్రులు మనోహర్ రావు, శరత్ బాబు, వెంకట్రావు, విజేందర్ రెడ్డి, ప్రవీణ్, శిరీష, అనురాధ, మాధవి, వరప్రసాద్, భాస్కర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో ఘనంగా సన్మానింపజేశారు. ఈసందర్భంగా కాళేశ్వరం సర్పంచ్‌గా గెలుపొందిన వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ..తన గెలుపు పట్ల నాయొక్క స్నేహ బృందం కాళేశ్వరం వచ్చి సన్మానింపజేయడం ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి స్నేహభావం తనకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.



# నైతిక విలువలు పాటించాలి

**-రాజీమార్గంలో పయనించి కేసులు పరిష్కారం చేసుకోవాలి**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



నైతిక విలువలు పాటించి రాజీమార్గంలో సాగాలని, వివాదాలకు తావులేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ఆదివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదరా భావంతో కలిసి మెలిసి జీవించినప్పుడు వివాదాలు తలెత్తవని, ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని అన్నారు. పంతాలకు పోయి కేసుల్లో ఇరికి పోలీస్ స్టేషన్‌లు కోర్టుల చుట్టూ తిరిగితే నష్టమే తప్ప లాభం ఉండదని, మనశ్శాంతిని డబ్బుని సమయాన్ని కోల్పోవలసి వస్తుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్‌లో కేసుల్లోని ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను కొట్టివేయడం జరుగుతుందని అవకాశాన్ని వినియోగించుకోవాలని జడ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఆర్ దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, డిఎస్పి సంపత్ రావు, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.శ్రీనివాస్, సీఐ నరేష్, ఎస్ఐలు సాంబమూర్తి, సుధాకర్, న్యాయవాదులు, కక్షి దారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడాలి

**-సర్పంచ్ హసీనా బానో-అక్బర్ ఖాన్‌లకు ఘన సన్మానం**

మహదేవపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్ గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన హసీనా బానో-అక్బర్ ఖాన్, ఉపసర్పంచ్ తుంగల శ్రీజ-సంతోష్‌లను పోత వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానింపజేశారు. ఈసందర్భంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరించాలని కోరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోత రామకృష్ణ అధ్యక్షతన రైతులు ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కమలాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద కారు బోల్తా

**-తల్లి కూతుళ్ల పరిస్థితి విషమం...!**

**-క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు**

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కమలాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలో ఆదివారం ఉదయం స్విఫ్ట్ డిజైర్ కారు బోల్తా పడిన ఘటనలో మంథనికి చెందిన తల్లికూతుళ్లు తుమ్మల సౌజన్య, తుమ్మల సునీతలకు తీవ్ర గాయాలయినట్లు కాటారం ఎస్సై-2 కోడూరి రాజశేఖర్ తెలిపారు. మంథని నుండి మేడారం వైపు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగినట్లు కాటారం ఎస్సై తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై-2 కోడూరి రాజశేఖర్ తెలిపారు.

## నేడు కాటారం నూతన సర్పంచ్‌గా పంతకాని సడవలి ప్రమాణ స్వీకారం..

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త


పంతకాని సడవలి

కాటారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పంతకాని సడవలితో పాటు పాలకవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలందరూ హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జవ్వాజి దంపతులు

మహదేవపూర్(పలిమెల), డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం పలిమెల నూతన సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలిమెల మండలంలో పలిమెల సర్పంచ్‌గా జవ్వాజి పుష్పలత-తిరుపతి ఏకగ్రీవం అయ్యారు. కాగా మంత్రి శ్రీధర్‌బాబును కలుసుకొని శాలువాలు, పూలబోకేలతో జవ్వాజి దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. పలిమెల సర్పంచ్‌గా ఏకగ్రీవం అయిన జవ్వాజి పుష్పలత-తిరుపతిలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా పంతకాని సమ్మయ్య

మహదేవపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షునిగా పంతకాని సమ్మయ్యను నియమించినట్లు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాలలో పద్మశాలి సంఘం కమిటీలను నియమించిడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షునిగా మొత్కూరి రవి

మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



మహముత్తారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మొత్కూరి రవి ఎన్నికయ్యారు. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పద్మశాలి సంఘాలను బలోపేతం చేయడంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ గాదె రమేష్ చేస్తున్న కృషి ఫలితంగా అన్ని మండలాలలో పద్మశాలి సంఘం కమిటీలను నియమించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే రాజకీయ పదవులలో పద్మశాలి సంఘం బాధ్యులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సూచించారు.

# అసంపూర్తి భవనాలకు మోక్షం లభించేనా

**-నేడు కొలువుదీరనున్న పాలకవర్గం**

**-ఆర్థిక ఒత్తిళ్ళ నుంచి కార్యదర్శులకు ఉపశమనం**

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాల క్రితం చేపట్టిన గ్రామపంచాయతీ పక్కా భవనాలు పలుచోట్ల నేటికీ అసంపూర్తిగానే ఉండిపోయాయి. మండలంలో కేవలం కొన్ని గ్రామాలకు మాత్రమే శాశ్వత భవనాలు ఉండగా మరికొన్ని ఇరుకు గదులు, కిరాయి రూములతో నెట్టుకుస్తుండగా మరికొన్ని పంచాయతీల భవనాలు పూర్తికాకుండా ఉండిపోయాయి. కాగా పాలన సౌలభ్యం, పంచాయతీ కార్యకలాపాల నిర్వహణ తోపాటు ఆదర్శ గ్రామాలుగా రూపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామానికి నూతన భవనాలను మంజూరు చేస్తుంటుంది. ఇందులో భాగంగానే మండలంలోని కొన్ని గ్రామాలకు గతంలోనే శాశ్వత భవనాలు పూర్తయి అందుబాటులో ఉన్నాయి. అలాగే కాల్ నాయక్ తండా, శంకరం తండాలో నూతన భవనాలు నిర్మించబడ్డాయి.

**-అసంపూర్తిగా భవనాలు...**

కాగా మండలంలోని మండల కేంద్రం చెన్నారావుపేట, అక్కల్ చెడ, జల్లి, తిమ్మరాయిని పహాడ్, లింగాపురం, పాపయ్యపేట, జోజిపేట నారాయణ తండా గ్రామాలలో ఒక్కో భవనం చొప్పున ప్రభుత్వం రూపాయలు 13 లక్షలు మంజూరు చేసింది.



తొలుత నిర్మాణం నిర్మాణం చేపట్టిన, నిధుల భారం తదితర కారణాలతో అట్టి భవనాలు పూర్తి కాకుండా ఉండిపోయాయి. కేవలం స్లాబు పూర్తయిన ఇతర పనులన్నీ పెండింగ్లోనే ఉండిపోయాయి. దీంతో కార్యక్రమాల నిర్వహణకు అధికార యంత్రం పాలకవర్గం ఇబ్బంది పడుతుంది. మరికొన్నిచోట్ల ఇరుకు గదులు, కిరాయి రూముల్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**-నేడు కొలువుదీరనున్న పాలకవర్గం....**

కాగా మండలంలోని 30 గ్రామ పంచాయతీలకు ఈనెల 17న మూడో విడత ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22 నుంచి పరిపాలన అమల్లోకి వచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో అన్ని గ్రామాల్లో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డు సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరనున్నారు. సుమారు రెండు సంవత్సరాల తర్వాత నూతన పాలకవర్గం వస్తుండడంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అసంపూర్తిగా ఉన్న భవనాలు సైతం పూర్తి అయితే పరిపాలన సౌలభ్యం మరింత సౌకర్యవంతంగా ఉందంటున్నారు.

**-ఆర్థిక ఇబ్బందుల నుంచి కార్యదర్శులకు ఉపశమనం....**

కాగా గ్రామ పరిపాలన పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ పరిధిలోనే ఉంటుంది. కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, గ్రామ సభలు నిర్వహించాలన్న సర్పంచ్ అధ్యక్షతన కార్యదర్శులు



చేపడుతుంటారు. అలాంటిది సుమారు రెండు సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో కార్యదర్శులు రోజువారి తమ పనులతో పాటు ఆర్థిక కార్యకలామాలకు ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొన్నా రు. గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు, సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ఆర్థిక నిధులు ముడిపడి ఉంటాయి. పాలకవర్గం లేక కేవలం కార్యదర్శి మాత్రమే ఉండడంతో నిత్యం ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొన్నారు. అలాంటిది నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరిస్తున్న వేళ తమకు ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయని వారు పేర్కొంటున్నారు.

## యువతను క్రీడల వైపు మళ్లించడమే లక్ష్యం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడా అధికారి చిర్రా రఘు**

**-'సండేస్ ఆన్ బైస్కిల్' ఘనంగా ర్యాలీ...**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఫిట్ ఇండియా మిషన్ పిలుపు మేరకు 'సండేస్ ఆన్ బైస్కిల్' కార్యక్రమాల ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించి, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్రా రఘు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ క్రీడా మైదానం నుండి అంబేడ్కర్ విగ్రహం వరకు బైస్కిల్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో యువత, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకర జీవనశైలి ప్రాధాన్యతపై ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్రా రఘు మాట్లాడుతూ..రోజువారీ జీవితంలో సైక్లింగ్‌ను అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ ఫిట్ ఇండియా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ యువతను క్రీడల పట్ల ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది శివసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేట గ్రామపంచాయతీ కారోబార్ మృతి

చెన్నారావుపేట, డిసెంబర్, ప్రభాతవార్త



అనారోగ్యంతో గ్రామపంచాయతీ కారోబార్ మృతి చెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం నెలకొంది. గ్రామానికి చెందిన కంచ దూడయ్య (65). అనే వ్యక్తి స్థానిక గ్రామపంచాయతీలో సుమారు 45 సంవత్సరాలుగా కారోబారుగా పనిచేస్తున్నాడు అన్నారు. ఇటీవలే అనారోగ్యానికి గురయ్యాడన్నారు. ఈ క్రమంలో ఇంట్లోనే ఆరోగ్య విషమించి మృతి చెందాడన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు కాగా దశాబ్దాల కాలంగా గ్రామపంచాయతీలో పనిచేస్తూ అందరితో అన్యోన్యంగా ఉండే దూడయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .

## రాష్ట్రస్థాయికి ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

భీమదేవరపల్లి: డిసెంబర్ 21 (ప్రభాతవార్త)




హనుమకొండ లోని ఎస్టి పీటర్స్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన లో మోడల్ స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో తొమ్మిదవ తరగతి విద్యార్థి బొల్లంపెల్లి తనీష్ చేసిన ప్రాజెక్ట్ వేస్ట్ మానేజ్మెంట్ స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా స్థాయి మొదటి బహుమతి సాధించడమే కాకుండా, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముజీబుర్ రెహ్మాన్ తెలిపారు. 8వ తరగతి విద్యార్థి అభిరామ్ జిల్లా స్థాయి రెండవ బహుమతిని గెలుచుకున్నారు. వీరిద్దరికీ గైడ్ టీచర్లుగా స్వరూప, సునీత వ్యవహరించారు. ముల్కనూరు మోడల్ స్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండలో జరిగిన 4వ 'నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్' పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం హనుమకొండ చౌరస్తాలోని జక్రియా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు తమ నైపుణ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలు యువతలో ఆత్మరక్షణతో పాటు మానసిక బలాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, నాయకులు కుమార్ యాదవ్, పల్లపు రమేష్, నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సాంఘిక సంక్షేమ గురుకులంపై ప్రత్యేక దృష్టి సారించాలి

నర్సంపేట, డిసెంబర్ 21 , ప్రభాతవార్త



సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రత్యేక దృష్టి సహకరించాలని జిల్లా కలెక్టర్ కు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం గిరిజన గురుకుల పాఠశాల కళాశాలలో జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి బాధితులపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నర్సంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి పలు అంశాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా నర్సంపేట మునిసిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి 30 కోట్లు మంజూరు అయినట్లు, అతి త్వరలో జీఓ జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.



# విజయం నాది కాదు...

## మన గ్రామాభివృద్ధిని కోరుకునే మీ అందరిది.

## కాకులమర్రి శ్రీలత, సర్పంచ్ ఏటూరునాగారం.

**ఏటూరునాగారం ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు నేడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏటూరు నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున



అఖండ మెజారిటీతో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్న కాకులమర్రి శ్రీలత ఏటూరునాగారం గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు విజయం తనది కాదని.. ఏటూరు నాగారం గ్రామపంచాయతీ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరిది అన్నారు.ఉన్న ఊరిపై మీకున్న మమకారాన్ని ఓటు రూపంలో చూపి సర్పంచ్‌గా గెలిపించి నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ ఆనందాన్ని మీతో కలిసి పంచుకోవాలని నేడు ఓడగుడం ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి ఉదయం 9 గంటల నుంచి విజయోత్సవ ర్యాలీగా గ్రామపంచాయతీ దాకా ఉంటుందని,అనంతరం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరూ వచ్చి ఈ వేడుకలో పాల్గొంటేనే ఈ విజయానికి పరిపూర్ణత లభిస్తుందనీ, అందరూ తప్పక రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# మీ డబ్బు మీ హక్కుపై ప్రత్యేక అవగాహనా సదస్సు

## డిసెంబర్ 23 న సదస్సు నిర్వహిస్తామన్న ఎల్డియం జి.జయ ప్రకాష్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** 10 సంవత్సరాల నుండి ఆయా ఖాతాలలోనే ఉండి ఇప్పటివరకు విడిపించని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను



పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమము ఈ నెల 31 వరకు కొనసాగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాలు ఆ పైన క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకొనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, ఐ ఆర్ డి ఏ బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం నిర్వహించనట్లు ఎల్ డి ఎం తెలిపారు.ఆర్థిక పరమైన ఆస్తులు వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్థని , సంప్రదించి సలహాలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతకు ఘన సత్కారం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 21:** మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో శివాలయ నిర్మాణానికి మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేసిన హైదరాబాదుకు



చెందిన ప్రముఖ సినీ నిర్మాత,ఎస్ ఎన్ ఆర్ అవెన్యూస్ అధినేత ఎస్ ఎన్ రెడ్డి నీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం వేదోక్త మంత్రోచ్ఛరణ ల నడుమ శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి త్వరలోనే మరికొంత ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్లా ని గౌరీ శంకర్, అల్లి శ్రీనివాస్ గురు స్వామి, జూపాక కృష్ణస్వామి, అప్పని శ్రీనివాస స్వామి, తుమ్మ మల్లారెడ్డి, సర్వ వెంకయ్య, కడి వెండి నరసింహ చారి, మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

## మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు.

**మల్లంపల్లి ప్రభాత వార్త.** రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 14న నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సర్పంచిగా ల్యాద శ్యామ్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ నేడు మల్లంపల్లి గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గ్రామంలోని పెద్దలు, మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు యువకులు మహిళలు అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి తన ప్రమాణ స్వీకారాన్ని



విజయవంతం చేయాలని కోరారు. రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీకి పాలకవర్గం ఏర్పడు తుందని గ్రామంలోని పెద్దలందరూ పాలకవర్గానికి సహకారం అందించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# మేడారంకి పోటెత్తిన భక్తజనం

## ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.




మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ముందస్తుగా భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగున ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటున్నారు.గద్దెల ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ఆ ప్రాంగణమంతా దుమ్ములేస్తోంది. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 21:** స్థానిక ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో 1985 86 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి



మిత్రులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని ఆప్యాయత పలకరింపులతో పులకరించి పోయారు. చదువుకున్న పాఠశాలను చిన్ననాటి మధురస్మృతులను, గుర్తుకు తెచ్చుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు . అనంతరం ఆయా వృత్తుల్లో స్థిరపడినటువంటి వారి వివరాలను తెలుపుతూ కుటుంబ సభ్యుల వివరాలు పిల్లలు స్థిరపడినటువంటి ఉద్యోగాల వివరాలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యా నేర్పినటువంటి గురువును శాలువా తో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పినట్టువంటి ఉపాధ్యాయుడు సిద్ధం శెట్టి రామ గోవిందం మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు పలువురు ఉన్నత స్థానాల్లో ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తోటి ఉపాధ్యాయులు అనుకూల పరిస్థితులు లేనందువల్ల రాలేకపోయారని అన్నారు. ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ,అత్తమామలను వృద్ధాప్యంలో వారికి సేవలు అందించాలని కొంతమంది తమ తల్లిదండ్రులను అనాథ శరణాలయాల్లో చేర్పిస్తున్నారని ఆ విధానానికి స్వస్తి పలకాలని ,వారి ఆలనా పాలనా చూసుకొని జన్మనిచ్చిన రుణాన్ని తీర్చుకోవాలని సూచించారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం సకుటుంబంగా విచ్చేసిన జంటలను వేదికపైకి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత, ఎస్ ఎన్ ఆర్ అవెన్యూస్ అధినేత ఎస్ ఎన్ రెడ్డి తోటి మిత్ర బృందానికి జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుమ్మ మల్లారెడ్డి, జాస్తి శ్రీకాంత్, సర్వ వెంకయ్య, బొలుసాని గౌరీ శంకర్, అజ్మత్ ఖాన్ , తాడూరి రఘు, కడివెండి నరసింహ చారి, డిడ్డి మోహన్ రావు, మాదరి రామయ్య, పడమటింటి శ్రీనివాస్, ఆకుల సాంబయ్య, ప తేమొహమ్మద్, అశోక్, సాంబశివరావు, గఫర్ ఖాన్, అప్సర్ పా ష, జయ ,హైమావతి, సుజాత, పద్మ, సుహాసిని, తిరుమల ,చంద్రకళ, ప్రభావతి, సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# నేడు యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. గ్రామ పంచా యతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో



ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు


## ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



టి ఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు.రాజు ఆధ్వర్యంలో శుక్రవారం టీఎన్జీవోస్ భవన్ ములుగులో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన్న సందర్భంగా క్రైస్తవ మతస్థులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పవిత్రంగా భావిస్తూ ప్రేమ శాంతి సంతోషాలను పంచుకోవడానికి జరుపుకునే వేడుక ఈ క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ భవన్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంబి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కే.సరిత, ప్రదీప్ గద్దం రమాదేవి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పంచాయతీ సెక్రెటరీల ఫోరం జిల్లా అధ్యక్షులు పిట్టల రవి మరియు క్రైస్తవ ఉద్యోగులు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# గట్టమ్మ దగ్గర వేలంపాట నిర్వహణకు ప్రకటన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



మేడారం మహా జాతర 28 జనవరి 2026 నుండి 31 జనవరి 2026 లో అత్యంత ఘనంగా జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గేట్ వే ఆఫ్ మేడారంగా పిలుచుకునే గట్టమ్మ దేవస్థానం జాకారం గ్రామం, ములుగు నందు 24 డిసెంబర్ న ఉదయం 10 గంటలకు కొబ్బరికాయలు,పసుపు కుంకుమ, వివిధ అంశాల పై ( వి వి ధ దుకాణములు నడుపుకోను హక్కులకు గాను)వేలములు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణం నందు నిర్వహించబడును. ఈ క్రమంలో సకాలంలో పాటదారులు పాల్గొనగలరని కార్యనిర్వాహణాధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించడం దారుణం

మంగపేట డిసెంబర్21, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండల కేంద్రం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల నిరసన వ్యక్తపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనే స్కీమ్ ప్రతిపాదించి 20 సంవత్సరాలు అవుతుంది ఇప్పటికిప్పుడు స్వతంత్ర సమరయోధుని పేరును ఏ బిల్లు ప్రవేశపెట్టకుండా ఏ ఆలోచన తో పేరును తొలగించాలి అని బీజేపీ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి చివరికి ఈ పథకం నే తీసెయ్యాలి అనే ఆలోచన తో మోడీ ప్రభుత్వం ఉన్నట్లు క్లియర్ గా తెలుస్తుంది, అదేవిధంగా జి రామ్ జీ చట్టం ద్వారా 125 రోజులు పని ని కల్పిస్తాం అని పైకి చెప్పి కనీసం 50 రోజులు కుడా ఇవ్వలేని బీజేపీ ప్రభుత్వం గాంధీ వర్సెస్ రాముడు అన్నట్లు గా రాజకీయం చేస్తున్నా బీజేపీ పార్టీ పద్ధతి మార్చుకోవాలి అని తెలియజేస్తూ కాలం అనుకులించని పరిస్థితి లో కరోనా కాలంలో కావొచ్చు గడ్డు పరిస్థితి లో కావొచ్చు నిరుపేద



కుటుంబాలకు ఉపాధి హామీ పథకం తోనే పూట గడిచిన పరిస్థితి వుంది అని వివరిస్తూ, అణగారిన వర్గాల పై జరుగుతున్న ఈ దాడి పై ప్రజా పక్షనా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అని బీజేపీ తమ వైఖరిని మార్చుకోవాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, మేడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన పంచాయితీలు

గోవిందరావుపేట ప్రభాతవార



మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలలో సోమవారం నాడు, సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలకు పంచాయతీలను కార్యదర్శులు ముస్తాబు చేశారు. చల్వాయి గోవిందరావుపేట పసర గ్రామాలు మేజర్ పంచాయతీలు కాగా మిగతా 15 మైనర్ గ్రామపంచాయతీలుగా ఉన్నాయి. ఉదయం ఆఫీసు టైమింగ్ లో సర్పంచుల ప్రమాణ స్వీకారాలు జరగ నున్నాయి. ఏ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయాలలో ఆయా పంచాయితీల గత స్పెషల్ అధికారులు సర్పంచుల చేత మరియు పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అనంతరం లాంచనప్రాయంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన సర్పంచులను వారి వారి స్థానాలలో ఆసీనులుగా చేస్తారు. నేటి నుండి సర్పంచుల మొదటి పని దినం ప్రారంభం అవుతుంది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు మొదటి రోజు ఆయా గ్రామ పంచాయతీల ప్రజలకు సర్పంచ్ మరియు పాలకమండలి సభ్యులు ఎలాంటి శుభపరి నామమైన వార్తను లేదా పనిని అందిస్తారని పంచాయతీ ప్రజలు ఆశిస్తున్నారు. మొదటి సంతకం ఏ ఫైలుపై చేస్తారని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసిన సర్పంచులు మొదటి రోజు ప్రజానీకానికి ఏమిస్తారని చూస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలు నేటి నుండి సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలోకి రానున్నాయి. పంచాయతీల అభివృద్ధికి ఇది శుభ సూచకంగా ప్రజలు భావిస్తున్నారు.

## పంచాయతీరాజ్ డైరెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

మంగపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త.

ఇటీవల నూతనంగా ఎన్నికైన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఇమ్మడి సోమయ్యను ఆదివారం మండలంలోని కమలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు బేవర సత్యనారాయణ శాలువాలతో సన్మానించి కేకును కట్ చేసి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు యువత నాయకులు శాలువాలుగాపై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడిన ప్రతి వ్యక్తిని గుర్తించి తగిన ప్రాధాన్యతను కల్పిస్తుందని అన్నారు. పార్టీని గెలిపించడంలో మంగపేట మండలం పూర్తి బాధ్యత వ్యవహరించిందని అందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అనసూయ సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండలానికి ప్రత్యేక అభినందనలు తెలిపారని ప్రతి ఒక్కరిని తమ ఆత్మ బంధువులుగా భావిస్తున్నారని గుర్తు చేశారు. పార్టీని గెలిపించడం కోసం ప్రతి ఒక్కరూ స్వతహాగా బాధ్యతలు తీసుకున్నారని వారందరినీ ఎన్నటికీ మర్చిపోయే పరిస్థితి రాదని హామీ ఇచ్చారు. నాపై అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఈ పదవ వచ్చేందుకు ప్రత్యేకత పైడాకుల అశోక్ అన్నకి రుణపడి ఉంటాను ఆయన అన్నారు. మీ మధ్యలో ఉండి మీతో ఉన్న నాకు ఈ బాధ్యత వచ్చింది సహకరించిన మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలని ఆయన అన్నారు. ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని మీ శ్రేయస్సు నా అభిమతంగా పనిచేస్తానని మీ అందరికీ ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని గుమ్మడి సోమయ్య తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమానికి హాజరైన ప్రతి



ఒక్క కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిళ జయరాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ద నరసింహారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా పున్నారావు, తాడువాయి పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ పాక సాంబయ్య సీనియర్ నాయకులు మిమ్మల్ని రాంబాబు, ఐరెడ్డి సాంబ రెడ్డినాయకులు బట్టర్ సెట్టి గౌతం కుమార్, మాజీ ఎంపీటీసీ చింత సురేష్ తోట అశోక్ అజ్మీర రాజు గుగులోతు నవీన్ తలారి గోపి, మైముద్దీన్ దాసరి బుజ్జి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షురాలు మిరియాల శైలజ వడ్లకొండ భాను పోలసాని సరళ, ఎస్ కే అనిత కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

## వెంకటాచారి కుటుంబానికి సర్పంచ్ సుమలత ఆర్థిక సహాయం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర గ్రామం అభ్యుదయ కాలనీలో, అనారోగ్యం బరిన పడిన వెంకటా చారి కుటుంబానికి ఆదివారం పసర సర్పంచ్ భుఖ్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజనలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులతో వెంకటాచారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసు కున్నారు. నగదు తో పాటు 25 కేజీల బియ్యం ఒక ఇంటిపైన కప్పే ఒక కవర్ ను కుటుంబ సభ్యులకు అందించి తమఔదార్యాన్ని చాటు కున్నారు. ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క

మంగపేట డిసెంబర్21, ప్రభాతవార్త.



నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. మంగపేట మండల కేంద్రం లోని సీఎస్ఐ చర్చి వద్ద ప్రజలు గత ఎన్నికల ప్రచారం లో భాగంగా స్థానిక నాయకులచే ప్రచారంలో పాల్గొన్న మంత్రి సీతక్కని సీసీ రోడ్డు కావాలని అడుగగా మంజూరు చేసి ఆదివారం సీసీ రోడ్డు ను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం,మేడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మంగపేట డిసెంబర్21, ప్రభాతవార్త.** బీఆర్ఎస్ పార్టీ మంగపేట గ్రామ కమిటీ అధ్యక్షులు నూనె లింగయ్య తండ్రి గారైన నూనె కనకయ్య ఆదివారం ఉదయం మృతి చెందిన వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిచిన పార్టీ నాయకులు తాటి కృష్ణ, చిట్టీమల్ల సమ్మయ్య, అయూబ్, యాలవర్తి శ్రీనివాస్,బుట్టో, గుడివాడ శ్రీహరి, సత్యనారాయణ , సింగారిబోయిన నర్సయ్య, మహిళలు కాటూరి సుగుణ ,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, రూప భద్రయ్య, పుల్లారావు, తదితరులు పాలుగోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో స్వర్ణయుగం

**పేద ప్రజల పాలిట కల్పవృక్షం**

**ఉపాధి హామీ పథకం**

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు**

**ప్రజలను మోసం చేశాయి**

**పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వద్ద**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దేశంలో స్వర్ణయుగం ఉన్నదని,అట్టడుగు వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందించామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలని బిల్లు ప్రవేశపెట్టిన క్రమంలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు.తొలుత పబ్లిక్ గార్డెన్స్ లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని కామెంట్స్:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక సంక్షేమ



పథకం కాదు – ఇది చట్టబద్ధమైన హక్కు.... ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వలసలు తగ్గాయి, స్థానికంగా ఉపాధి కల్పన జరిగింది... మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన పథకంగా ఇది దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది... దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు ఈ పథకం ఒక రక్షణ కవచంలా పనిచేసిందన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.గ్రామాల్లో చెరువులు, కాలువలు, రహదారులు, పచ్చదనం పెంపు వంటి ఆస్తుల సృష్టి జరిగింది. ఉపాధి హామీ పథకం వల్ల గ్రామ పంచాయతీలకు అధికార వికేంద్రీకరణ జరిగింది.పేరు మార్చడం ద్వారా కాదు – ప్రజలకు హక్కులు కల్పించడం ద్వారానే నిజమైన వికసిత భారత్ సాధ్యమవుతుంది. చట్టాల పేర్లు మార్చడం రాజకీయ ప్రచారం తప్ప ప్రజలకు ఉపయోగం లేదు... గత 11 నెలలుగా ఉపాధి హామీ పథకానికి తగిన బడ్జెట్ కేటాయింపులు చేయడంలో పూర్తిగా విఫలమైంది... పనిదినాలు తగ్గించి, కూలీలకు చెల్లింపులు ఆలస్యం చేయడం ద్వారా పేదల జీవనాన్ని దెబ్బతీసింది... పేదలకు పని కల్పించాల్సిన పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కొత్త పేర్లు, కొత్త మిషన్లు తెస్తోంది... కోవిడ్ తర్వాత పెరిగిన నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం వద్ద స్పష్టమైన ప్రణాళిక లేదని విమర్శించారు... గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతున్నా కేంద్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తోంది. రైతులు, కూలీల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీలు మాటలకే పరిమితమయ్యాయి. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు నలిగిపోతుంటే కేంద్రం స్పందించడంలేదు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం లేదా బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారింది. కాంగ్రెస్ తీసుకొచ్చిన ప్రజాహిత చట్టాలను కూల్చివేయడమే బీజేపీ లక్ష్యంగా పనిచేస్తోంది.కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం దేశం కోసం కుటుంబాన్ని త్యాగం చేస్తున్నది అని అన్నారు. గాంధీ గొప్పతనం పసి పిల్లల నుంచి పండు ముసలి వరకు తెలుసు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను మోసం చేస్తున్నారు..తీళీళీ నేతలకు గాంధీ గొప్పతనం తెలియదు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి శ్రీనివాస్ రావు, టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోక వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

**మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు**

**మల్లంపల్లి ప్రభాత వార్త,**



రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 14న నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సర్పంచిగా ల్యాద శ్యామ్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ నేడు మల్లంపల్లి గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గ్రామంలోనీ పెద్దలు,మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు యువకులు మహిళలు అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి తన ప్రమాణ స్వీకారాన్నీ విజయవంతం చేయాలని కోరారు. రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీకి పాలకవర్గం ఏర్పడుతుందని గ్రామంలోని పెద్దలందరూ పాలకవర్గానికి సహకారం అందించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

## హలో బహుజన చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆదివారం హనుమకొండ చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో 2026 జనవరి 25న జరిగే హలో బహుజన చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు శ్రీరాముల పైడి అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు రమేష్ లు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జన్ను సాంబయ్య మాట్లాడుతూ ఈ దేశానికి అతి ఉన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జనవరి 26న రాజ్యాంగం అమలు జరిగిన దినాన్ని పురస్కరించుకొని ఈ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని రాజ్యాంగ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని అలాగే రాజ్యాంగంలోని అంశాలు రాజ్యాంగం గొప్పతనం ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని చదవాల్సిన బాధ్యత ఉందని తెలుపుతూ ఈ సందర్భంగా వచ్చే నెల జనవరి 25న హన్మకొండలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కరపత్ర విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వ రాపు, రమేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి ముదిరాజ్, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు శ్రీరాముల పైడి, కొంగర సూర్యరావు, గోనిగంటి రమేష్, ఎండి సహిత, మంచాల వెంకటేశ్వర్లు, రుద్రారపు హేమలత కొండిరాజు తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**డిసెంబర్ 24న జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి**

**సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కందుకూరి దేవదాస్**

**డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఈనెల 24న రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని చేసే పెన్షనర్ల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా బకాయిల సాధన సమితి రిటైర్డ్ ఉద్యోగులను కోరింది. ఆదివారం 21 డిసెంబర్ 2025 న హనుమకొండ లోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని పి.ఆర్.టి.యు.భవన్లో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ బకాయిల సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కందుకూరి దేవదాసు గారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది . ఈ కార్యవర్గ సమావేశం ఉద్దేశించి అధ్యక్షులు కందుకూరి దేవదాసు మాట్లాడుతూ మార్చి 2024 నుండి నవంబర్ 2025 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయి 21 నెలలు గడిచినా రిటైర్మెంట్ బకాయిలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో పెన్షనర్లు మానసిక వేదనకు గురి అయి, ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ, కొంతమంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ లక్షలాది రూపాయలు చెల్లించలేని స్థితిలో డబ్బులు లేక రిటైర్మెంట్ డబ్బులు కొరకు ఎదురు చూస్తూ రిటైర్మెంట్ బకాయిలు రాకముందే వాటిని కళ్ళ చూడక ముందే, అప్పులు చెల్లించలేక బ్యాంకు ఈఎంఐ లు కట్టలేక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక, మానసిక శోభకు గురి అయి అనారోగ్యంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 35 మంది ఉద్యోగులు చనిపోయినా గాని ముఖ్యమంత్రి కనికరించకపోవడం ఏమాత్రం పెన్షనర్ల పట్ల దయా, కనికరం లేకుండా ఉండడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయంగా రావలసిన జిపిఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్ లీవు ఎన్ క్యాష్ మెంట్, పి.ఆర్.సి.2020 ఏరియర్స్, సరెండర్ లీవులు తదితర పెండింగ్ బకాయిలు అన్నింటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని మూడు నెలల నుండి వివిధ రకాల పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసినప్పటికీ, రిటైర్మెంట్ బకాయిలు చెల్లించనందున విధి లేని పరిస్థితిలో నవంబర్ 17న ఇందిరా పార్కులో మహా ధర్నా కూడా చేపట్టడం జరిగింది. అయినా ప్రభుత్వం రిటైర్మెంట్ బకాయిలు చెల్లించనందున రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు బకాయిల సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు నిరాహార దీక్షను చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనుమకొండ, వరంగల్ జిల్లాలు సంయుక్తంగా హనుమకొండ లోని ఏకశిలా పార్కులో డిసెంబర్ 24 బుధవారం రోజున ఉదయం 10:30 గంటల నుండి మూడున్నర గంటల వరకు నిరాహార దీక్ష చేపట్టబోతున్నామన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు, యం.డి. మహబూబ్ అలీ, అడిషనల్ జాయింట్ సెక్రెటరీ ఎం.డి. అబ్దుల్ గపార్ లు మాట్లాడుతూ ఇప్పటివరకు రిటైర్డ్ అయిన ప్రభుత్వ పెన్షనర్లు , బకాయిలు రాని జిల్లాలోని పెన్షనర్లు అందరూ అధిక సంఖ్యలో నిరాహార దీక్షలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్. కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీ మేకిరి దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు ఇ. ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ దుర్గం రవి, బి. సారయ్య, పోతు రాజి రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# ఆ కుటుంబాల్లో మూడు పర్యాయాలు సర్పంచ్‌లే

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఒకసారి భర్త మరోసారి భార్య ఇలా ఆ కుటుంబాల్లో మూడు పర్యాయాలు సర్పంచ్ లుగా గెలిచి ప్రజాసేవకు అంకితమైన సంఘటనలు మండలంలో నెలకొన్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని జీడిగడ్డ తండా లో టిఆర్ఎస్ బలపరిచిన బానోతు వినోద బరిలో నిలిచి 19 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు కాగా ఈమె భర్త లాల్ సింగ్ ఉమ్మడి ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ గా ఒకసారి అలాగే తండా నూతన గ్రామంగా ఏర్పడగా తొలి సర్పంచ్‌గా గెలుపొందారు మొత్తానికి ఇరువురు దంపతులు మూడు పర్యాయాలుగా సర్పంచులుగా కొనసాగుతున్నారు.

**బాపునగర్ లో....:** కాగా మండలంలోని బాపునగర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్





బలపరిచిన సీనియర్ నాయకుడు మాలోతు రామచంద్రు బరిలో నిలిచి 12 ఓట్లతో గెలుపొందారు గతంలో ఇతని భార్య మాలోతు గుడి ఉమ్మడి బాపునగర్ గ్రామానికి రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలుపొందారు ఇలా ఈ రెండు కుటుంబాల్లో ఇరువురు దంపతులు మూడు పర్యాలు సర్పంచులుగా గెలుపొందడం పట్ల పలువురు ఆశ్చర్యపోతున్నారు కొంతమందికి దురదృష్టం వెంటాడినట్లు గెలుపు లభించక



పోగా వీరు ప్రతిసారి గెలవడంతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజా సేవకు కట్టుబడి పని చేస్తామని వారు పేర్కొన్నారు.

## గాదె ఇన్నయ్యను వెంటనే విడుదల చేయాలి

### దళిత నాయకుడు సంఘీ ఎలేందర్

వరంగల్ సిటి డిసెంబర్21 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాస్వామికవాది గాదె ఇన్నయ్య ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్ కోరారు. వరంగల్ జిల్లా తమ్మెర భవన్ కార్యాలయం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారనే కారణంతో సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్య ను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. మావోయిస్టు నేత హిడ్మా ఎన్కౌంటర్ లో మరణించిన అనంతరం, హిడ్మా స్వగ్రామానికి వెళ్లి ఆయన తల్లిని పరామర్శించారనే అక్కసుతోనే జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు ఆదివారం ఉదయం జనగాం జిల్లా జాఫర్గఢ్‌లో గాదె ఇన్నయ్యను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛకు విరుద్ధంగా ఈ తరహా చర్యలకు పాల్పడడం దుర్మార్గమని అన్నారు. గాదె ఇన్నయ్యకు ఎలాంటి హాని తలపెట్టకుండా వెంటనే ఆయనను విడుదల చేయాలని తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా కమిటీ ద్వారా ఆయన డిమాండ్ చేశారు.

## పాఖాల తైబందీ సాగు ఖరారు చేసేది ఎప్పుడు

ఖానాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పాఖాల తైబందీ సాగు ప్రతి సంవత్సరం డిసెంబర్ మొదటి వారంలో ఖరారు చేయాల్సి ఉండగా నాలుగో వారం వచ్చినా కూడా పాకాల తైబంది నిర్వహించకపోవడం ఏమిటని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు తైబంది ఖరారు చేయాలని అడుగుతున్నా కూడా నిమ్మకు నీరెత్తినట్లు పాకాల కమిటీ సభ్యులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ దిగబడులు, యూరియా కొరతతో తుఫాను ప్రభావం వల్ల దిగుబడులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రబీకి పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలని, చెరువు నిండా నీళ్లు ఉన్నాకూడా సాగు నిర్వహించకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోకపోయినట్లయితే రైతులతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని అన్నారు. ఇప్పటివరకు యాసంగి బోనస్ ఇంకా చెల్లించలేదని రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రాజు చేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు వలస పోయే పరిస్థితి దాపురించిందని అన్నారు. రైతులకు యూరియా అందించే పరిస్థితి లేకనే తైబంది ఖరారుపై ప్రశ్నార్థకంగా మారిందా అని అన్నారు. ఏది ఏమైనా పాకాల తైబంధి ప్రతి ఎకరాకు అందించాలని లేనియెడల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం నూతన సర్పంచ్ దాసరి రమేష్, ఉపసర్పంచ్ ఉప్పు రాజు, తక్కెలపల్లి రమేష్, మాజీ ఎంపిటిసి బోడపులు, రామస్వామి, వల్లె శ్రీను, దేవినేని వేణుగోపాల్, తోటకూరి కిషన్, ఉప్పు కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో కొనసాగుతున్న సస్పెన్షన్ లో పర్వం

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార

స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తికాగానే అధికార కాంగ్రెస్ పార్టీలో సస్పెన్షన్ల పర్వం కొనసాగుతుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇప్పటికే బోజెరువు, పాపయ్యపేట, ఎల్లాయిగూడెం, ఖాదర్ పేట తదితర గ్రామాల్లో పలువురు కార్యకర్తలు నాయకులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా ఇందులో భాగంగానే ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామంలో పలువురుని పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంద సోమయ్య పేర్కొన్నారు. సస్పెండ్ అయిన వారిలో వార్డు సభ్యుడు సప్పిడి ప్రియాంక నరేష్, సప్పిడి బుచ్చయ్య, సప్పిడి సాగర్, సప్పిడి సాయిలు, పులి మంజుల, మెడబోయిన కేశవులు, మాదారపు కేశవులు, కుక్కల నరసింహస్వామి, ఒరుగంటి ప్రభాకర్ రావులు ఉన్నారు. కాగా మండల కేంద్రం చెన్నారావుపేట గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఓటమికి అంతర్గత విభేదాలు గ్రూప్ తగాదాలే కారణమని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. రెబెల్ అభ్యర్థులు బరిలో ఉండడం మూలంగానే కాంగ్రెస్కు గండిపడిందన్నారు. ఇకపై అభ్యర్థికి సహకరించక వ్యతిరేకంగా పనిచేసిన వారిపై నేడు రేపు చర్యలు ఉంటాయని సమాచారం.

## లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చు



నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రాజీ పడదగిన కేసులలో లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవచ్చని అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.గిరిధర్ తెలిపారు. ఆదివారం నర్సంపేట కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో మొత్తం క్రిమినల్ కేసులు 24, సైబర్ నేరాల కేసులు 08 పరిష్కారం జరిగాయి. అదేవిధముగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో 399 కేసులు పరిష్కారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏపీపీ రవి కిరణ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి, లోక్ అదాలత్ మెంబర్స్ టి సునీత, శైక్ రహిముద్దీన్, సీఐ లు, ఎస్ఐ లు కోర్టు సిబ్బంది న్యాయవాదులు, కక్షిదారులూ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్21, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని నేడు నిర్వహించడం లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం, మొదటి సమావేశం ఉందని ఈ ప్రక్రియకు ఎంపిడివోలు, తహశీల్దార్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించాల్సి ఉన్నందున ప్రజావాణిని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యే నా జీవితానికి పునాది

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వరంగల్ సిటి డిసెంబర్21 ప్రభాతవార్త



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో మధుర జ్ఞాపకాలు పంచుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. 1975–76 బ్యాచ్ మామునూరు క్యాంపు పాఠశాల కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆదివారంవరంగల్ రంగశాయిపేట లోని ఆర్.ఆర్.గార్డెన్స్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లోఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తన బ్యాచ్ సభ్యులతో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తన జీవితానికి పునాది వేసింది ప్రభుత్వ పాఠశాలని పేర్కొన్నారు. ఈ పాఠశాల తమకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు అలవర్చిందని తెలిపారు. పాఠశాల దశలోనే హాకీ క్రీడాకారుడిగా, ఎస్ఐ నుంచి సిపి స్థాయి వరకు సేవలందించడం లో గురువుల పాత్ర అమూల్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకొచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోటి విద్యార్థి మిత్రులు ఎమ్మెల్యే నాగరాజు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గాదె ఇన్నయ్య అరెస్ట్ కు సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఖండన

వరంగల్ సిటి డిసెంబర్21 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమ కారుడు, ప్రజాతంత్ర వాది గాదె ఇన్నయ్య ను ఎన్ ఐ ఎ(విత్తి) ఉపా చట్టం కింద అరెస్టు చేయడం దుర్మార్గమని సిపిఐ (ఎమ్ ఎల్ )మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఖండించారు. గ్రేటర్ వరంగల్ లో ఏర్పాటు చేసిన నిరసన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను టార్గెట్ చేసి నిర్మూలన చేయాలని నరమేధాన్ని అమలు చేస్తోంది అన్నారు. దానిని వ్యతిరేకిస్తున్న వారిపై కక్షసాధింపు చర్యలు కేంద్రం ప్రారంభించింది. అందులో భాగంగానే గాదె ఇన్నయ్య, మరికొందరు పై ఉపా కేసు బనాయించు కేసు పేరు తో అరెస్టు లకు పాల్పడుతుందని అన్నారు. గాదె ఇన్నయ్య పై పెట్టిన కేసును ఉపసంహరించుకుని, వెంటనే విడుదల చేయాలని కోరారు.

## సహకార సంఘాలకు పర్సన్ ఇన్చార్జిల నియామకం

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం పర్సన్ ఇన్చార్జిల నియామకం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఈనెల 19న సహకార సంఘాల పాలకవర్గాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో చెన్నారావుపేట, అమీనాబాద్ సహకార సంఘాల పాలకవర్గం రద్దయింది. 2024 ఫిబ్రవరి తోనే ఐదు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం రెండు పర్యాయాలు పొడిగించింది. కాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పాలకవర్గం రద్దు కాగా ప్రభుత్వం పర్సన్ ఇన్చార్జిలను నియమించింది. దీంతో చెన్నారావుపేటకు డిసిఓ అసిస్టెంట్ రిజిస్టర్ విజయభాస్కర్ రెడ్డి, అమీనాబాద్ కు డిసిఓ సీనియర్ ఇన్స్పెక్టర్ విమలాలు నియమితులయ్యారు. ఇకపై ఈ సహకార సంఘాల కార్యకలాపాలు వీరు పరిధిలోకి వచ్చాయి.

# గాంధీ పేరు తొలగించినందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ నిరసన

**జనగామ టౌన్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకంపేరులో గాంధీ పేరు తొలగించడానికి వ్యతిరేకంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా డీసీసీ



అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టం నుండి మహాత్మాగాంధీ పేరును తొలగించాలనే తీసుకున్న నిర్ణయం తీవ్రమైన సైద్ధాంతికమైందన్నారు. గాంధీజీ శ్రమ గౌరవానికి, సామాజిక న్యాయానికి అత్యంత పేదలపట్ల రాజ్యం యొక్క నైతిక బాధ్యతకు ప్రతీక అన్నారు. ఈ పేరు మార్పు బీజేపీ ఆర్ఎస్ఎస్‌లకు గాంధీజీ విలువలతో ఉన్న దీర్ఘకాలిక అసౌకర్యం అపనమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని, ప్రజల కేంద్రీకృత సంక్షేమ చట్టంతో జాతిపితకు ఉన్న సంబంధాన్ని చెరిపివేయడానికి చేసిన ప్రయత్నం అన్నారు. ధర్నాలో టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, చింతకింది మల్లేశ్, మైనార్టీ జిల్లానాయకులు ఎండి.జమాల్‌షరీఫ్, జిల్లానాయకులు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజమౌళి, జిల్లా నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుక్ కమ్ హెల్పర్స్‌కు వంటల పోటీలు

**జనగామ టౌన్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ధర్మకంచ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న కుక్ కమ్ హెల్పర్స్‌కు ఆదివారం వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన కుక్ కమ్ హెల్పర్స్ ఉత్సాహంగా పాల్గొని ఆహార భద్రత, పరిశుభ్రత ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పోషక



విలువలు గల రుచికరమైన వంటకాలను సిద్ధం చేశారు. ప్రతీమండలం నుంచి వచ్చిన సభ్యులు తమ ప్రత్యేకతను చాటే విధంగా వివిధ రకాల కూరగాయలతో సృజనాత్మకమైన వంటలను అక్కడికక్కడే తయారు చేశారు.ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మకంచ విద్యార్థులు వండిన ఆహార పదార్థాలను రుచిచూసి విజేతలను ఎంపిక చేయడం విశేషం.పోటీల ఫలితాలలో మొదటి స్థానం లక్ష్మీ సాధించగా, రెండవ స్థానంలో సుజాత, మూడవ స్థానం హాసియ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజనపథకం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి శంకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మకంచ ప్రధానోపాధ్యాయులు యం. కనకయ్య పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా ఇన్‌చార్జి ఉమాదేవి, నళిని, ప్రశాంత్ తదితర సిబ్బంది ఈ కార్యక్రమం విజయవంతానికి విశేషంగా కృషి చేశారు.

# ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లానూతన కమిటీ

**జనగామ కల్చరల్, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

జనగామ జిల్లా కేంద్రంలో రేణిగుంట్ల మురళి అధ్యక్షతన పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పిఎస్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుర్ర రమేష్‌గౌడ్ ఎన్నికల అధికారిగా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గౌరవ




అధ్యక్షులుగా మర్యాల రమేష్ బాబు, అధ్యక్షుడిగా వేల్పుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గైని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నల్ల లలిత, పి.శ్రీధర్, నిర్వహణా కార్యదర్శులుగా ఇ.శ్రీనివాస్ రెడ్డి, ఎ.సుజాత, కార్యదర్శులుగా సిహెచ్. ఉపేంద్రం, జి. మంజుల, సంయుక్త కార్యదర్శులుగా జాన్ సుందర్, కే.వినోద రాణి, ట్రెజరర్‌గా బుక్క శ్రీనివాస్, స్టేట్ కౌన్సిలర్లుగా సిహెచ్. సమ్మక్క, దోర్నం ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న బుర్ర రమేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల మనుగడ కోసం ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎంను, పీఈటీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడమే లక్ష్యంగా ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా,ఎంఈఓలుగా పి.ఎస్ హెడ్మాస్టర్లనే నియమించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

## - కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి

**బచ్చన్నపేట, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

బచ్చన్నపేట మండలం స్థానిక శ్రీనివాస గార్డెన్లో బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ కార్యకర్తల సమీక్షా సమావేశం ఆదివారం బచ్చన్నపేట మండలం ఇన్‌చార్జ్ బండకింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల్లో సర్పంచులుగా పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడ నిరాశ చెందవద్దని, సర్పంచుల గెలిచిన అభ్యర్థులను అభినందించారు. ఓటమి చెందిన అభ్యర్థులు ఎక్కడ కూడా మనోధైర్యాన్ని కోల్పోవద్దని వారికి పార్టీ అండగా ఉండి భవిష్యత్తులో అవకాశం వస్తే ఎంపీటీసీలుగా గాని చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ సర్పంచ్ బాలకిషన్, బచ్చన్నపేట సర్పంచ్ నర్సింగరావు, బడానగరం సర్పంచ్ ఇజ్జగిరి రాములు, కట్కూర్ సర్పంచ్ బలరవీంద్రనాథ్, వీఎస్ఆర్ నగర్ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, బోనకొల్లూరు సర్పంచ్ చిక్కుడు కల్పనా కృష్ణ, నారాయణపూర్ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్, బసిరెడ్డిపల్లి సర్పంచ్ సిద్ది నరసమ్మ మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, కిసాన్ సెల్ నిదిగొండ శ్రీనివాస్, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, జంగిటివిద్యనాథ్, జ్యోతి భాస్కర్, మైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహత్మ చారి గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ గ్రామాల ఉపసర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# జనగామ వార్త



# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌లకు సన్మానం

**బచ్చన్నపేట, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నుకోబడిన కట్కూరు గ్రామ సర్పంచ్ బల్ల రవి, వార్డ్ మెంబెర్స్ గంజి గోపాల్, చింతల భాస్కర్,



వీఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్, వార్డ్ సభ్యులుగా చింతల శ్రీనివాస్, పుట్ట మహేష్, గొడుగు మహాలక్ష్మీ నర్సింహులును ముదిరాజ్ సంఘం తరుపున అధ్యక్ష కార్యదర్శి డైరెక్టర్స్ అందరూ కలిసి ఎన్నికైన వారికి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుసంఘం అధ్యక్షుడు గొడుగు రాజనర్సయ్య, కార్యదర్శి రెడ్డం విదేయ్ కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డబోయిన అశోక్, పుట్ట నర్సింహులు, పిట్టల శ్రీనివాస్, గొడుగు బాలరాజు, గొడుగు కనకరావు, బోయిని శ్రీకాంత్, బొయిని మహేష్, రెడ్డం రాజు, పందుగ సుధాకర్, రెడ్డబోయిన హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిరైతులకు సైబర్ నేరాలపట్ల అవగాహన

## - ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్

**రఘునాథపల్లి, డిసెంబరు 21 (ప్రభాతవార్త) :**

చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామ శివారులోని సిరి కాటన్ ఇండస్ట్రీ సమీపంలో పత్తి అమ్మకం రైతులకు, వ్యాపారులకు, గ్రామస్తులకు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల నుండి వచ్చినటువంటి మెసేజ్లను వాట్సాప్ లింకులను ఓపెన్ చేసి సైబర్ క్రైమ్ నేరస్తుల మాయలో పడి అనేకమంది డబ్బులను పోగొట్టుకోవడం జరుగుతుందని, అపరిచితుల వ్యక్తుల నుండి ఫోన్ కాల్ గాని వివిధ రకాలైన మెసేజ్లు వచ్చినట్లయితే ఆ లింకులను ఓపెన్ చేయకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వ్యాపారస్తులకు తెలియజేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రేపాక వీరన్న, శ్రీకాంత్, రాము, తదితరులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజలకు అండగా కమ్యూనిస్టులు

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పీడిత ప్రజలకు కొండంత అండగా కమ్యూనిస్టు పార్టీ అసమాన త్యాగాలతో నిలిచిందని సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ ఉమ్మడి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలోని ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సు కు సంబంధించిన కరపత్రాన్ని కొత్తపల్లి రవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస దోపిడీదారులైన ఆంగ్లేయులపై భారత స్వాతంత్ర పోరాటం తోపాటు కరడుగట్టిన భూస్వాములపైన కార్మికుల శ్రమశక్తిని జలగల్లా తాగుతున్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా మహోన్నత పోరాటాలు చేసిన ఘనత.చరిత్ర.కమ్యూనిస్టు పార్టీలది అన్నారు. భారతదేశంలో నేడు గుతా పెట్టుబడిదారులు భూస్వామ్య అవశేషాలు పీడిత



ప్రజలను విభజిస్తూ దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలను వాటి మీద ఆధారపడి జీవిస్తున్న కోటానుకోట్ల మంది ప్రజలను దోచుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన పలు బిల్లులు మెజార్టీ ప్రజలకు అపార నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకాన్ని చట్టపరంగా ఉన్నప్పటికీ ఆ పథకాన్ని రద్దు చేస్తూ నూతన లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ బహుళ జాతి కంపెనీల లాభాల కోసం ఈ నూతన చట్టాలు తెచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను సమీక్షించుకొని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నూతన పోరాట ఎత్తుగడలను రూపొందించాలని ఆయన కోరారు. ఈనెల 27న జరిగే రాష్ట్ర సదస్సులో మార్క్సిస్ట్ మేధావులు బత్తిని శ్రీనివాస్, జి భార్గవ మాస్ లైన్ నాయకులు, పోటు రంగారావు, కేజీ రామచందర్, కె రఘు,తదితరులు ప్రసంగిస్తారని ఆయన అన్నారు. ఈ సదస్సుకు ప్రజలు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు తోపాటు నాయకులు కోల రాజు, లక్క సాంబయ్య, ఏరుకొండ ఉపేంద్రం, రాజబోయిన రాజాలు,గాదం కట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ముదురుకోల రాజేందర్ మాదన్నపేట రోడ్‌కి చెందిన దుకాణం కొద్ది రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలకు దగ్ధం కాగా ఆదివారం రోజున స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, 13 వ వార్డు ఇంచార్జి శ్రీరామోజు రోజారాణి మురళి వారి కుటుంబాన్ని కలిసి 8000 రూపాయల ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండోజు కార్తీక్, కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు రొట్టె సురేష్ కుటుంబానికి (చిన్ననాటి మిత్రులు) 2005 సంవత్సరం 10వ తరగతి మిత్రులు ఏకమై ఆదివారం 20 వేల రూపాయలను అందజేశారు. అనంతరం మృతుడు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం తల్లి మృతి చెందడంతో పాటు ఇటీవల తండ్రి మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలుగా మారడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్నేహితులు. తన స్నేహితుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాజేష్ చాంద్ పాషా, రఘు, నగేష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

### కరాటే తరగతులు ప్రారంభం

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఆదివారం కరాటే తరగతులు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రానికి చెందిన పప్పు విజయ్ కుమార్ హనుమాన్ కరాటే తరగతుల పేరుతో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు దేహ దారుఢ్యానికి వ్యాయామంతో పాటు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. అదేవిధంగా స్వ రక్షణ కూడా లభిస్తుందన్నారు. ఈ కరాటే తరగతులకు విద్యార్థులను అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. తరగతులు ఉదయము 5:30 నుండి 7 గంటల వరకు ప్రతిరోజు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు (చిట్యాల )చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఇటీవల మండల కేంద్రంలోని ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ మహనుభావుడు విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రముఖులను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం ముందు ఆయన నిరసన తెలుపుతూ.. తెలంగాణ ప్రజల గుండెల తో పాటు యావత్ భారత దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వీరవనిత. మహనీయురాలు చాకలి ఐలమ్మని ఆ పోరాట యోధురాలి ఉద్యమ స్ఫూర్తి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. మండల కేంద్రంలో నెలకొల్పిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించి ఈ ప్రాంత ప్రజలు గుర్తుంచుకునేలా చేయాలని ఆయనే ప్రముఖులను కోరారు.

### పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్‌గా పాత్రికేయుడు

చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త



పత్రిక రంగం ద్వారా విశేషమైన అభిమానులను సంపాదించుకున్న ఒక యువకుడు, ఇప్పుడు ప్రజాప్రతినిధిగా తన నూతన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని పాత ముగ్ధుపురం గ్రామానికి చెందిన పాత్రికేయుడు అలవాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ బలపరచగా గ్రామ 1వ వార్డు మెంబర్ గా ఘన విజయం సాధించారు. దీంతో ఉప సర్పంచ్ ఎంపికలో శ్రీనివాస్ కు మరో అవకాశాలు లభించింది మిగతా వార్డు సభ్యులు నూతన సర్పంచ్ సమక్షంలో శ్రీనివాస్ ను ఉపసర్పంచిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపసర్పంచ్ కావడంతో తనపై బాధ్యతలు మరింత పెరిగాయి అన్నారు అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా శ్రీని వాసును నూతన సర్పంచ్ నరుమాస కరుణాకర్ సీనియర్ పాత్రికేయులు వేములపల్లి రాజులు ఘనంగా సన్మానించారు.

### నేడు సర్పంచ్ల ప్రమాణ స్వీకారం

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు అనగా సోమవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్లచే వారి వారి గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రమాణ స్వీకారం చేయించనున్నట్లు ఎంపీడీవో శుభ నివాస్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

-ముగిసిన ప్రత్యేక అధికారుల పాలన....

గత రెండున్నర సంవత్సరాల క్రితం రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో నాటి నుండి నేటి వరకు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలన కొనసాగించింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులను సర్పంచ్ లుగా పేర్కొని నేటి ప్రమాణ స్వీకారం ద్వారా పదవీ బాధ్యతలను అప్పగించే కార్యక్రమం అధికారులు చేపట్టారు. దీంతో ఇన్నాళ్ల ప్రత్యేక అధికారులుగా ఉన్నటువంటి అధికారుల పాలన నేటితో ముగిసింది.

### ఎన్టీఆర్ నగర్లో గుడిసెలు దగ్ధం

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త



పట్టణ శివారు ఎన్టీఆర్ నగర్లో ప్రమాదవశాత్తు గుడిసెలు దగ్ధమైన సంఘటన ఆదివారం నెలకొంది. సర్వేనెంబర్ 111 లో 2021 సంవత్సరంలో కొంతమంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. కాగా గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాల నుంచి డిటిబిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నవంబర్ 26న స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న స్థలాన్ని సర్వే నిర్వహించారు. కాగా పట్టణానికి చెందిన వేల్పుల కన్నయ్య దంపతులు కావాలని గుడిసెలు దగ్ధం చేశారని డిపిఆర్పి పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. సంఘటన తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రద్దు చేయడం అన్యాయం

## బ్రాంచి ఉపాధ్యక్షులు వేలబోయిన సుజేందర్

భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



సింగరేణిలో నిధుల కొరత నెపంతో ఈ నెల 23న ఏరియా లెవల్లో జరిపే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని యాజమాన్యం రద్దు చేయడం అన్యాయమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు వేలబోయిన సుజేందర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలు నిర్వహించుటకు తక్కువ బడ్జెట్ మంజూరు చేసిందని, దీనిపై కార్మికులు చాలా ఆగ్రహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు కష్టపడి లాభాలు తెస్తుంటే, తమ పండుగ లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని జరపకుండా, రాజకీయ నాయకుల మెప్పుల కోసం సింగరేణి నిధులను దుబారా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పెద్ద మొత్తంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను నిధుల కొరతతో ఎలా నిర్వహిస్తారో వేచి చూడాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం, కార్మికుల శ్రేయస్సు కోసం వెచ్చించాల్సిన నిధులను ప్రభుత్వ అవసరాలకు , మంత్రుల మెప్పుకోసం, ఫుట్బాల్ ఆటల కోసం వెచ్చించి, సింగరేణి కార్మికుల ఆత్మగౌరవ పండుగలాంటి ఆవిర్భావ దినోత్సవాన్ని నిధుల కొరతతో నిర్వహించలేమని చెప్పడం సింగరేణి అస్తిత్వానికి ఆటంకంగా ఉందని యాజమాన్య వైఖరి విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం, నూతన బొగ్గు గనుల కోసం భూనిర్వాసిత ప్రాంతాల అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన సింగరేణి నిధులను యాజమాన్యం తన ఇష్టానుసారంగా మళ్లించడం సమంజసం కాదని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న ఈ విధానాల పట్ల సింగరేణి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన హెచ్చరించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గతంలో మాదిరిగా ఘనంగా నిర్వచించడం కోసం తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అంతే కాకుండా ఇప్పటినుండైనా యాజమాన్యం సింగరేణి నిధులను దుబారా చేయడం మానుకొని, కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించి, పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచాలని వేలబోయిన సుజేందర్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాసకట్ల నర్సింగరావు, పాండ్రాల మల్లయ్య , కడారి శంకర్, నారాయణ, శీలం రాజు, ఒరం లక్ష్మణ్ ,అల్లం శ్రీనివాస్, భాస్కర్, శ్రీరాములు , రాజు ,సాగర్ ,కొత్తూరు మల్లేష్ ,పని రమేష్ ,బత్తుల స్వామి, పునీత్ రావు, ప్రవీణ్, అడప రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఉద్దేశ్యంగా పూర్వకంగా గాంధీ పేరు తొలగింపు

## కాంగ్రెస్ ఆద్వర్యంలో నిరసన ధర్నా

భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త



మహాత్మగాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును ఉద్దేశ్యంగా పూర్వకంగా తొలగించారని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రేస్ పార్టీ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ నేతృత్వంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకంకు జాతిపిత పేరు సరైందని ఆయన పేరు పెట్టడం జరిగిందని, బీజేపీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టాలని ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకంను నీరు కార్చటం కోసం పేరు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, నాయకులు బుర్ర కోమురయ్య, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, క్యాతరాజు సాంబమూర్తి, గూట్ల తిరుపతి, సుంకరి రాంచంద్రయ్య, కుమారస్వామి, భువన్‌సుందర్, అంబాల శ్రీనివాస్, ఇర్ఫాన్, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# సంజీవరావు సేవలు మరువలేనివి

భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త



భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌లో సీనియర్ లీడర్‌గా దాసారపు సంజీవరావు సేవలు మరువలేనివని సీనియర్ లీడర్ వి శ్రీనివాసరావు అన్నారు. సంజీవరావు అకాల మరణం పట్ల భూపాలపల్లి పట్టణంలోని స్కౌట్ ఆఫీస్‌లో సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. 20 ఏళ్లుగా స్కౌట్‌లో సంజీవరావు విశిష్ట సేవలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, సూర్య, తిరుపతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కొలువు దీరనున్న కొత్త సర్పంచ్ లు

## నేడు లాంఛనంగా ప్రమాణ స్వీకారోత్సవం

చిట్యాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



మండలంలో నూతనంగా ఎన్నికైన కొత్త సర్పంచ్ లు నేడు పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వం, ఎన్నికల అధికారులు నిర్ణయించిన మేరకు సోమవారం ఉదయం 11 గంటలకు ఆయా పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మండలంలో 26 గ్రామపంచాయతీలకు రెండేళ్ల తర్వాత ఎట్టకేలకు ఎన్నికల అనంతరం కొత్త సర్పంచులు కొలువు దీరనున్నారు. చిట్యాల సర్పంచ్ గా తౌటం లక్ష్మి ్మ, అందుకు తండా సర్పంచ్ గా కాసం మాధవి, చింతకుంట రామయ్య పల్లి సర్పంచ్ గా మటిక సుజాత, దూతు పల్లి సర్పంచ్ గా తరాల ప్రమీల, గిద్దె ముత్తారం సర్పంచ్ గా బుర్ర చంద్రకళ, జడల్ పేట సర్పంచ్ గా కర్రు లక్ష్మి ్మ, జూకల్ సర్పంచ్ గా ఎలకొండ సంధ్యారాణి, కొత్తపేట సర్పంచ్ గా ఉమ్మనబోయిన పద్మ, లక్ష్మీ ్మపురం తండ సర్పంచ్ గా బానోతు స్వప్న, రామచంద్రాపురం సర్పంచ్ గా గాజే హేమలత అశోక్, వరికోలుపల్లి సర్పంచ్ గా పాశం పుష్పలత, వెంచరామి సర్పంచ్ గా కాసు రమ, చల్లగరిగా సర్పంచ్ గా సిరిపల్లి జంపయ్య, తిరుమలాపురం సర్పంచ్ గా జన్నే సురేష్, గుంటూరు పల్లి సర్పంచ్ గా గుంటుపల్లి నాగమల్లేశ్వరరావు, కైలాపూర్ సర్పంచ్ గా కొడారి ఓదెలు, కాల్వపల్లి సర్పంచ్ గా పులి అంజిరెడ్డి, నవాబుపేట సర్పంచ్ గా పర్లపల్లి రవి, గోపాలపురం సర్పంచ్ గా గొర్రె శశి కుమార్, నైన్ పాక సర్పంచ్ గా నక్క భాస్కర్, ఓ డితల సర్పంచ్ గా బండి భగవాన్ లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 12 మంది మహిళా సర్పంచులు, 14 మంది పురుష సర్పంచులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు.

# పద్మశాలి సంఘం ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా పిట్ట సురేష్ బాబు

చిట్యాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



పద్మశాలి సంఘం ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా తిరుమలాపురం గ్రామానికి చెందిన పిట్ట సురేష్ బాబు ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అలగొండ రాజేంద్రప్రసాద్ తెలిపారు. పద్మశాలి సంఘం ఐక్యవేదికను పటిష్టం చేయడంలో పిట్ట సురేష్ బాబు కృషి చేశారని ,ఆయన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ తెలిపారు. తన సేవలను గుర్తించి, మండల అధ్యక్షుడిగా నియమించడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్ , పద్మశాలి సంఘం ఐక్యవేదిక మండల నాయకులకు పిట్ట సురేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

చిట్యాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన దామరశెట్టి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇంటర్ సహచరులు ఉపక్రమించారు. ఈ మేరకు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ 14 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తిన తాము ఉన్నామంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో కేతిరి సుభాష్, ఎ లగొండ చిరంజీవి, తుపాకుల రాజకుమారి, కోడెల మహేష్, కడార్తి చైతన్య, గుప్తా వెజ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు సభ్యుడిగా మొగిలి ప్రమాణ స్వీకారం

చిట్యాల, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



చిట్యాల గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యుడిగా శనిగరపు మొగిలి సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రామ్ నగర్ కాలనీకి చెందిన శనిగరపు మొగిలి సీనియర్ గా అపారమైన అనుభవం కలిగిన వ్యక్తిగా కాలనీలో పేరు సంపాదించుకున్నారు. గ్రామపంచాయతీ 12వ వార్డు సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఆయన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు గ్రామ పాలకుల ప్రమాణ స్వీకారం

మహదేవపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 10గంటలకు స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ రామారావు ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో ప్రమాణ స్వీకరోత్సవాలు జరపాలి

భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



భూపాలపల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ కోరారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలు వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదని సూచించారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించి నట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ డి. నరేష్ కుమార్ తెలిపారు.

# ఉపాధిహామి చట్టాన్ని రద్దు చేసే కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలి

**-ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య**




**బయ్యారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
ఉపాధిహామి చట్టాన్ని నీరుగార్చే విధంగా బిల్లును రూపొందించిన బిజెపి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో సంబందిత బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో బివిజి రామ్‌జి బిల్లును పెట్టి ఆమోదింపజేసిందన్నారు. పేదలకు, వ్యవసాయ కార్మికులుక నష్టం చేసే బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సి, ఎస్టి బలహీన వర్గాలకు చెందిన 30కోట్ల మందికి పైగా పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని రద్దు చేస్తూ, పనిదినాలను పెంచామనే పేరుతో కూలీల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నారని మండిపడ్డారు. చట్టంలో 90శాతం నిధులు కేంద్రం ఇవ్వాల్సి ఉండగా దాన్ని 60శాతానికి కోత పెడుతూ 40శాతం నిధులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని బిల్లులో పెర్కొన్నారన్నారు. దీంతో నిధుల కొరత ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ఎత్తివేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మగాంధీ పేరును తొలగించి చట్టం పేరు మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గర్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ పేరు పెట్టడం సరికాదన్నారు. ఉపాధిహామి చట్టం ప్రకారం 100రోజులు తగ్గకుండా 200రోజులకు పెంచాలని, కూలీని 600లకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ల మురళీకృష్ణ, రామచంద్రపు మురళి, లింగయ్య, వెంకన్న, నాగేశ్వరరావు, నర్సింహా, బిక్షం, ఐకె పద్మ, సోమక్క, తుడుం వీరభద్రం, రాకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మద్ధతుతో గెలిచిన వార్డు సభ్యులకు సన్మానం

**బయ్యారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిజెపి మద్ధతుతో గెలిపిన వార్డు సభ్యులను ఆదివారం బిజెపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రేమ్‌కుమార్, ఆంగోతు శ్రీనులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని బాలాజిపేట పంచాయతీలో ఏడవ వార్డులో బిజెపి పార్టీ బలపర్చగా విజయం సాదించిన ప్రేమ్‌కుమార్, ఇర్సులాపురంలో ఒకటో వార్డు సభ్యునిగా బిజెపి పార్టీ బలపర్చగా విజయం సాదించిన ఆంగోత శ్రీను లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలంలో రోజురోజుకు బిజెపి పార్టీ విస్తరిస్తుందని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గ్రామాల్లో, వార్డుల్లో తమ విజయానికి కారణమని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలో స్వతంత్ర్యంగా గెలిచిన ముగ్గురు సర్పంచ్‌లు బిజెపి పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నంబూరు రామకృష్ణ, రేఖ ఉప్పలయ్య, కిరణ్, క్రాంతికుమార్, చంద్రయ్య, ఆడేపు జై తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందుల పంపిణి

**గార్ల, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
గార్ల మండలంలో ఈ నెల 22 నుండి 31వరకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు గార్ల పశువైద్యాధికారి డాక్టర్ వి.సురేష్‌కుమార్ తెలిపారు. 22న గోపాలపురం, 23న బుద్దారం, రాంపురం, 24న గార్ల, 25న పుల్లూరు, 27న ముల్కనూర్, చంద్రగిరి, 29న మద్దివంచ, 30న శేరిపురం, 31న పోచారం రెవెన్యూ గ్రామాల్లో ఉచితంగా నట్టల నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకశాన్ని గొర్రెలు, మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## 22నుండి31వరకు నట్టల నివారణ మందు పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ నెల 22 నుండి 31వరకు గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నట్టల నివారన మందులను త్రాగించినట్లైతే జీవాలలో వ్యాది నిరోదక శక్తి పెరిగి జీవాలు ఆరోగ్యంగాను సకాలంలో అధిక బరువు తూగుతాయని తెలిపారు. జీవాలు మట్టిని నాకడం ద్వారా, కలుషితమైన ఆహారం, నీటి ద్వారా చాలా రకాల పరాన్న జీవులు జీవాలను ఆశ్రయిస్తాయని తెలిపారు. పరాన్న జీవులు జీవాల ప్రేగు గొడల నుండి రక్తాన్ని పీల్చుకొని జీవాలకు నిరసాన్ని కలిగిస్తాయని జిగురు వాసనతో కూడిన విరోచనాలు, పొట్ట లావు అవడం,పెరుగుదల లేకపోవడం, గోంతు వాపు రావడం, రక్తహీనత తదితర లక్షణాలతో బాధపడుతూ అనారోగ్యానికి లోనవుతు ఉంటాయన్నారు. జీవాల పెంపకం దారులు అందరూ జిల్లావ్యాప్తంగా జరిగే ఉచిత నట్టల నివారణ మందుల పంపిణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నూతన ఎరువుల బుకింగ్ యాప్ ప్రారంభం వాయిదా

**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 22న ప్రారంభించనున్న నూతన ఎరువుల బుకింగ్ యాప్ ప్రారంభ కార్యక్రమాన్ని సాంకేతిక కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. తదుపరి జిల్లాలో అమలు చేసే తేదిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మరల తేది ప్రకటించే వరకు ప్రస్తుతం ఆయా మండలాల్లో అమలవుతున్న పద్ధతిలోనే యదావిదిగా రైతులు యూరియా పొందాలని సూచించారు.

## లోక్ అదాలత్‌లో 22లక్షల నష్టపరిహారం చెల్లింపు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఆదివారం నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా ఇటీవల కురవి రడ్డులో జరిగిన ప్రమాదంలో బాధితులకు భీమా కంపెనీ ద్వారా 22లక్షలు చెల్లించే విధంగా అంగీకార పత్రాన్ని అందజేసినట్లు లోక్ అదాలత్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ రఫి తెలిపారు. ఈ మేరకు రాజీపడిన కక్షిదారులకు న్యాయమూర్తి పూల మొక్కను బహుకరించారు. అనంతరం డిఎస్పి తిరుపతి రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదానికి కారణమైన వాహనం యొక్క భీమా కంపెనీవారు బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తారని తెలిపారు. ప్రజలు గమనించి రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో రాస్తారోకో వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సినియర్, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.




## యాప్ ద్వారా యూరియా పంపిణి తాత్కాలిక వాయిదా

**బయ్యారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



బయ్యారం మండల వ్యాప్తంగా ఈ నెల 22న ప్రారంభించనున్న నూతన ఎరువుల బుకింగ్ యాప్ ప్రారంభ కార్యక్రమాన్ని సాంకేతిక కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ డైరెక్టర్ తెలిపారని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాజు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ యాప్ విధానాన్ని నేడు ఐదు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి మండలంలో అమలు చేసే తేదిని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. మరల తేది ప్రకటించే వరకు ప్రస్తుతం ఆయా మండలాల్లో అమలవుతున్న పద్ధతిలోనే యదావిదిగా రైతులు యూరియా పొందాలని సూచించారు.

## బలరాంనాయక్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**-ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యశోద గార్డెన్‌లో బలరాంనాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరంలో పాల్గొన్న రామచంద్రునాయక్ మాట్లాడుతూ దేశంలో ఏ ఎంపి చెయ్యని విధంగా పేద ప్రజల ఆరోగ్యం కోసం మానుకోట ఎంపి బలరాంనాయక్ ఉచిత వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని కొనియాడారు.

-ఎం.పి బలరాంనాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని నా చివరి శ్వాస వరకు మానుకోట ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యవంతమైన జీవనం కోసం హైద్రాబాద్, వరంగల్ నుండి కార్పోరేట్ వైద్యులచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిభిరంలో పల్మొలజి, గ్యాస్ట్రో, కార్డియాలజి, అర్థోమాలజి, ఈఎన్‌టి, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనాలజి, ఆప్తమాలజి, ఈసిజి, టుడి వంటి స్పెషాలిటీలు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తమ పేరు మీద చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదలకు తమ వంతుగా సేవలు అందిస్తున్న ట్రస్ట్ నిర్వహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి, అల్లం నాగేశ్వరరావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, అమరేందర్‌రెడ్డి, వంశీనాయక్, రియాజ్ అన్సారి, అరుణ్‌నాయక్, ముజ్జు, వినయ్, డాక్టర్‌లు సాంబశివరావు, మురళీధర్, సాకేత్, చందన్‌కుమార్, సతీష్, ఓబుల్‌రెడ్డి, మౌనిక, సిందూజ, సనత్, సంతోష్, ప్రజలు పాల్గొన్నారు.



## కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్‌నాయకులు

**నర్మెట, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ ఇందిరాగాంధీ అని ఆశయ సాధన కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నాడని జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు డిసిసి



ఉపాధ్యక్షుడు గంగ నరసింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ ఎలేందర్ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 60మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రజాపాలన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాడని అన్నివర్గాల వారికి సమన్యాయం చేయడం కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో సైతం ప్రతి కార్యకర్త గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కోరారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, సర్పంచులు గోపగోని శ్రీధర్, చెవుల కుమార్, ధరావత్ రాజమణి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ధరావత్ లక్ష్మీ, పిఏసీఎస్ఎస్ డైరెక్టర్ చంద్రమౌళి, మండల, జిల్లా నాయకులు పరశురాములు, ప్రజ్ఞాపూర్, శ్రీధర్, కల్యాణమురళి, రమేష్, భూపతిరెడ్డి, బండి అశోక్, రామకృష్ణ, గొట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన సర్పంచ్ నీల కర్ణాకర్

**చిల్పూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ సర్పంచ్ నిల కర్ణాకర్ ఆదివారం




నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సర్పంచ్ ల సభ ఆధ్వర్యంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిమర్యాద పూర్వకంగా కలిసి రావడం జరిగింది. ఈ కార్యక్రమం బుగులు వెంకటేశ్వర స్వామి చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్ రావు, గ్రామ ఉపసర్పంచ్ మాలోత్ శ్రీలత, వార్డ్ మెంబర్స్ పంగ సంబరాజ్, డిండిగల రమేష్, తొందురు భవాని, దున్నపోతుల వెంకటయ్య, గ్రామ ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**తరిగొప్పుల, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలపరిధిలోని పోతారం గ్రామానికి చెందిన ఎండబట్ల బాలనర్సయ్య రోజువారీగా పశువులను మేతకు తీసుకెళ్లగా వంగ వెంకటేష్ వ్యవసాయ క్షేత్రం వద్ద తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ నియంత్రణకు ఎద్దు తగలడంతో కరెంట్‌షాక్ ప్రవహించి అక్కడికక్కడే మృతి చెందిందని, ఎద్దు విలువ దాదాపు రూ.70వేలు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం సహాయం అందించాలని, సంబంధిత విద్యుత్ అధికారులు సైతం స్పందించాలని బాధిత రైతు విలపించాడు.



## ఆర్టీసీ బీసీ సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

**డిసెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.నిరంజన్ డిసెంబర్ 23న హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం " రాష్ట్ర సర్వసభ్య సమావేశం విజయవంతం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. నిరంజన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 23. 12. 2025 నాడు ఉదయం: 9.30 గంటలకు, ఆర్.కన్వెన్షన్, డి మార్ట్ రెండవ అంతస్తులో, సంగీత్ నుండి క్లాక్ టవర్ రోడ్డులో సికింద్రాబాద్ యందు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశ ముఖ్య ఉద్దేశం



ఈ క్రింది అంశాలపై చర్చించనున్నట్లు తెలియజేశారు. 1) ఆర్టీసీలో బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాలు 2) రాష్ట్ర మహాసభ విజయవంతం ఆర్థిక పరిస్థితి 3) మనకు రావాల్సిన హక్కులు ( జాయింట్ మీటింగ్ సంబంధించిన సర్క్యులర్), ఆర్టీసీ కళాభవన్ లో మహాత్మ జ్యోతిబాపూలే ఉత్సవాల గురించి, 4) బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీ లో చేర్పులు మార్పులు మరియు రాష్ట్ర క్యాలెండర్ 5) రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు 2017 కు సంబంధించి, 2021!!2025 పే స్కేల్స్, మహాలక్ష్మి స్కీమ్స్ వచ్చిన తర్వాత చిన్న చిన్న పొరపాట్లకు ఉద్యోగాలు కోల్పోయిన అందరికీ మళ్లీ ఉద్యోగంలో తీసుకోవాలి, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి అనే అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుంది అని అన్నారు. ఈ ఐదు అంశాలపై ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు చర్చ జరుగుతుందని, 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు మీటింగ్ కు విచ్చేసిన ప్రముఖుల సందేశం ఉంటుందని, మధ్యాహ్నం 2.00 గంటల నుండి 3.00 గంటల వరకు భోజన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున ప్రతి డిపో నుండి 15 నుండి 20 మంది వచ్చే విధంగా ముఖ్యమైన నాయకులు లీవులు పెట్టుకొని, కొంతమంది స్పెషల్ ఆఫ్ డ్యూటీలు చేసుకుని, మరియు ఆఫ్ లో ఉన్న వాళ్ళందరూ ఒక టీం గా ఏర్పడి రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి సమయానికి సభా స్థలానికి చేరుకోవాలి అని అన్నారు. ఇది కీలకమైన సమావేశం మీ అందరి అభిప్రాయాలు మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది. కావున సమయం వృధా చేయకుండా అనుకున్న టైం కు రావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. నిరంజన్ విజ్ఞప్తి చేశారు.

## నేడే మాక్ డ్రిల్

### మాక్ డ్రిల్ ప్రాంతాలను సందర్శించిన జిల్లా అధికారులు

**ప్రభాతవార్త సుబేదారి :**

ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు తెలియజేస్తూ సోమవారం మాక్ ఎక్సర్సైజ్ ( డ్రిల్ )ను నిర్వహించే హనుమకొండలోని సమ్మయ్య నగర్, రెడ్డిపురం ప్రాంతాలతో పాటు స్నేహ నగర్ లోని ఎస్వీ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, ఇతర అధికారులు ఆదివారం సందర్శించారు. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ( నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఎన్డిఎంఏ) మార్గదర్శకాల ప్రకారం వరదల సమయంలో సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య భాగస్వామ్యం సమన్వయం సంసిద్ధత ప్రతిస్పందనలను అంచనా వేయడంలో భాగంగా మాకు ఎక్సర్సైజ్ ను సోమవారం నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో మాక్ ఎక్సర్సైజ్(డ్రిల్) నిర్వహించనున్న ఈ ప్రాంతాలలో ఏర్పాట్లను జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ పరిశీలించారు. వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే సహాయక చర్యలను గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈ మాక్ ఎక్సర్సైజ్ ద్వారా తెలియజేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించే ఈ మాక్ ఎక్సర్సైజ్ ( డ్రిల్) జరిగే సమ్మయ్య నగర్, రెడ్డిపురం, ఎస్వీ కన్వెన్షన్ లలో ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షి స్తున్నారు. మాక్ ఎక్సర్సైజ్ ప్రాంతాలలో ఏర్పాట్లను జిల్లా అగ్నిమాపక అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్డిఆర్ఎఫ్ అధికారి రవి, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 21**

రాయపర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశా రాయపర్తి: రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన సంక్షేమ శాఖల విద్యాలయాల్లో ఐదు నుండి తొమ్మిదవ తరగతి వరకు ప్రవేశం కోసం, ఉమ్మడి ప్రవేశ పరీక్షకు విద్యార్థుల దరఖాస్తు చేసుకోవాలని రాయపర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సరిత కోరారు. వచ్చే ఏడాది జనవరి 21 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి అదే ఏడాది ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత భోజన వసతితో వివిధ సంక్షేమ గురుకులాలు విద్యనందిస్తాయని తెలిపారు.

# తొర్రూరు వార్త

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో మోతే మహాజన్ ఉపేంద్ర బంగారుపతకం

**చిల్పూర్, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామనికి చేదిన్ మోతె వెంకటేష్ కుమారుడు బంగారు పతకం కైవసం భోపాల్‌లోని బర్ఖేడాలోని బీహెచ్ఇఎల్ పరిధిలో, నిర్వహించిన 16వ నేషనల్ డబ్ల్యుఎఫ్ఎస్‌కెఓ ఓపెన్ కరాటే




ఛాంపియన్‌షిప్ -2025లో తెలుగు బాలుడు మొతే మహాజన్ ఉపేంద్ర అద్భుత ప్రతిభ కనబరిచాడు. వరల్డ్ ఫునాకోషి షొటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ (మధ్యప్రదేశ్) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వందలాది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రెండు విభాగాల్లో 10ఏళ్లలోపు బాలుర విభాగంలో తలపడిన ఉపేంద్ర తన క్రీడా నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన స్పారింగ్ విభాగంలో ఉపేంద్ర అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా, కరట విభాగంలో తనదైన శైలిలో రాణించి కాంస్య పతకాన్ని సాధించాడు. జాతీయస్థాయిలో ఒకేసారి రెండు పతకాలు సాధించి విజేతగా నిలిచిన ఉపేంద్రను నిర్వాహకులు, శిక్షకులు కుటుంబ సభ్యులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పథకాలు ఉంచాలని పేర్కొన్నారు.

## నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం

**నర్మెట, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

నర్మెట సర్పంచ్‌గా ఎన్నికైన గోపగోని శ్రీధర్ గౌడ్‌ను స్నేహ సహకార పొదుపు సంఘం కమిటీ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి మిఠాయిలు తినిపించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని మండల కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, విద్యావంతులు పెద్దలు యువత తనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మల్లాడి కృష్ణారెడ్డి, గోపగోని విజయకుమార్, ప్రజ్ఞాపూర్ అంజయ్య, దేవులపల్లి గోపాలకృష్ణ, జంగిటి అంజయ్య, జోగిపర్తి ఉపేందర్, పాతూరి మల్లారెడ్డి, ముప్పిడి విజయప్రతాప్, మల్లాడి శ్రీధర్ రెడ్డి, జంగిటి దామోదర్, గోపగోని సుదర్శన్, ఎండి గౌస్, పాతూరి అంజనేయులు, ఎండి అలీముద్దీన్, చిర్ర వెంకటరెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## పాలకవర్గ ప్రమాణ స్వీకార వేళ... దామరవంచలో ఉత్కంఠ

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పంచాయతి పాలకవర్గ ప్రమాణ స్వీకార వేళ మండలంలోని దామరవంచ గ్రామంలో ఉత్కంఠ పరిస్థితికి తెరలేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఈనెల 22న నూతన సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన అభ్యర్థి తమకు కూడా సర్పంచ్‌గా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రం ఇచ్చినట్లు సోషల్‌మీడియాలో ధృవపత్ర ప్రతిని పోస్టు చేయడంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా వైరల్‌గా మారింది. మండల వ్యాప్తంగా ఈ విషయం చర్చనీయాంశంగా మారగా అధికారులను కంగు తినిపించింది. ఈ గ్రామంలో సర్పంచ్ పదవికోసం సనప సుజాత, నూనావత్ స్వాతిలు పోటీ పడ్డారు. ఈనెల 11న పోలింగ్ ప్రక్రియ జరిగి కౌంటింగ్ తర్వాత ఒక ఓటు మెజారిటీతో సనప సుజాత గెలిచినట్లు అధికారులు ప్రకటించారు. ఆ తర్వాత ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియను కూడా అధికారులు పూర్తి చేసారు. ఈనెల 22న ప్రమాణ స్వీకారానికి కూడా ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో ప్రత్యర్థి నూనావత్ స్వాతి కూడా గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రం జారీ చేసారంటూ ఆ ప్రతితో సహా ఆదివారం రాత్రి సంబంధిత వర్గాలు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో ఈ వ్యవహారం వైరల్‌గా మారింది. అధికారులతో సహా అందరిని ఉలిక్కిపడేలా చేసింది. ఫలితాల ప్రకటన తర్వాత రెండు రోజులకు దీనిపై రీకౌంటింగ్ చేపట్టాలని కోరుతూ జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసిన నూనావత్ స్వాతి వర్గీయులు ఆదివారం ఏకంగా తమ వద్ద ఎన్నికల అధికారులు జారీ చేసిన గెలుపు ధృవపత్రం ఉన్నందున తాము కూడా ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతున్నామంటూ సోషల్‌మీడియాలో హడావిడికి దిగారు. ఇదిలా ఉండగా దీనిపై స్పందించిన రిటర్నింగ్ అధికారి మాత్రం ఆ ధృవపత్రం తాను జారీ చేసింది కాదని స్పష్టం చేసారు. కావాలని వివాదం చేస్తున్నారని అన్నారు. మొత్తానికి ఈ వ్యవహారం గ్రామంలో ఉత్కంఠగా మారింది.

## నక్కవనిగూడెం కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కన్రాజ్‌రవీందర్

బచ్చన్నపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త :

నక్కవానిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కన్రాజ్ రవీందర్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ఎన్నుకున్నారు. రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, ఓబిసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, గ్రామ సీనియర్ నాయకుడు కామీడీ అమృతారెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన కన్రాజ్ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందడంలో ముందుండి అందిస్తానని తెలియజేశారు. పేదల కోసం కాంగ్రెస్ పార్టీలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, దానికి రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన నిదర్శమని అన్నారు. గ్రామంలో ఉన్న అందరూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకొని రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి కొయ్యడి శ్రీనివాస్, బొట్టు గణపతి, ఉపాధ్యక్షులు బొట్టు సత్తయ్య గోదలపరశురాములు, కరికే శ్రీకాంత్ ,నక్క వెంకటేష్, కార్యదర్శి తుపాకుల దుర్గేష్, బైరగోని రాజు, బైరగాని కుమార్ ,గోదాల సంపత్, సహాయక కార్యదర్శి తలారి చంద్రయ్య, బిచ్చల రాజు, ఎలగందుల సిద్దులు, గుర్రాల ఉపేందర్ ,పాక కిష్టయ్య ,కామెడీ నర్సిరెడ్డి ,గంపల ప్రదీప్, యూత్ అధ్యక్షులు బొట్టు అనిల్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు బైరగొని వెంకటేష్, బొట్టు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మొగోళ్ల జంబయ్య పంబాల నాగరాజు గోదాల లోకేష్ ,బుడిగె రాజు, బుడిగే నరేష్, పంపాల ప్రశాంత్, బొట్టు పరశురాములు, బొట్టు వెంకటేష్, బొట్టు జంపి, ఇంజు శేఖర్ ,ఇంజు కరుణాకర్ ,బొట్టు కమలాకర్, బొట్టు క్రాంతి ,గోలనుకొండ గణేష్, గుంటుపల్లి బాబు, బొట్టు వెంకటేష్, బొట్టు కుమార్ ,గొడుగు నరేష్, గొడుగు మహేందర్, తుర్కపల్లి బాబు, ఇంజు అనిల్, గంపల మహేందర్ ,గంపల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేదోడి కష్టాన్ని తన కష్టంగా అలవర్చుకోవాలి

### -బిజెపి ఎక్స్ ఎంపీ కొంపల్లి మాధవిలత

సంగెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రతి పేదోడి కష్టాన్ని తన కష్టంగా భావించాలని హైదరాబాద్ మాజీ ఎంపీ కొంపల్లి మాధవి లత అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా జిల్లాలో మాధవి లత పర్యటించారు. ఈ సందర్భంగా సంగెం మండల పరిధిలోని ఎలుగూరురంగంపేటలో పర్యటించారు. ఎలుగూరురంగంపేటలో నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జిని ఆమె పరిశీలించి త్వరితగతిన బ్రిడ్జిని పూర్తిచేసి రవాణా సౌకర్యం కల్పించాలని,





తాత్కాలికంగా ప్రయాణ సౌకర్యానికి ఇచ్చిన భూమిని ఆ యొక్క యజమానికి అప్పగించాలని ఆమె సూచించారు. అనంతరం బిజెపి పార్టీ బలపరిచిన గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుగురురంగంపేట సర్పంచ్ బెజ్జంకి బెజ్జంకి శేషాద్రి, పంతిని గ్రామ సర్పంచ్ కన్నయ్య, పసరగొండ గ్రామ సర్పంచ్ కొట్టె శ్రీవాణి రమేష్, ఎరుకల రమ్య, గ్రామ వార్డు మెంబర్ శ్రీనివాస్ వీరిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రతి సర్పంచ్ ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ ప్రతి పేదోడి కష్టాన్ని తన కష్టంగా అలవర్చుకోవాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరవేయడంలో గ్రామ సర్పంచ్ కీలక పాత్రధారుడని, గ్రామ సర్పంచ్ వారి గ్రామ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. గ్రామాల్లో నేడు ఎన్నుకోబడిన ప్రథమ పౌరుడైనటువంటి సర్పంచ్ అత్యంత బాధ్యతాయుతమైన పౌరుడని, ప్రజలు ఎన్నో ఆశలతో మిమ్ముల్ని ఎన్నుకున్నారని ఆ బాధ్యతను అహంకార పూరితంగా మలుచుకోకుండా సర్పంచ్ అనే ప్రథమ పౌరుడు స్వార్థతత్వం అలవర్చుకోకుండా నిస్వార్థ సేవా భావన, ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకున్నప్పుడే సర్పంచ్ అనే స్థానానికి సార్థకత చేకూరుతుందని అలాంటి సర్పంచ్ను ప్రజలు ఎల్లప్పుడూ వారి గుండెల్లో అమర్చుకుంటారని మాధవి లత ఈ సందర్భంగా సర్పంచులకు హిత బోధ చేశారు. సర్పంచ్లు గ్రామాల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తమ గ్రామాలను అభివృద్ధి పరుస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల అధ్యక్షులు దామెరొప్పుల చంద్రమౌళి, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ములుక ప్రసాద్, బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కే జీ బీ వీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

కొత్తగూడ డిసెంబర్ 21 ప్రభాతవార్త :

మండలంలో పోలారం గ్రామంలోని కే జీ బీ వీ పాఠశాలలో ఆదివారం మండల స్పెషల్ ఆఫీసర్ వి రాజేశ్వర్ ఆకస్మికంగా హాస్టల్ ను తనిఖీ



చేశారు. ఈ తనిఖీ లో భాగంగా మండల కేంద్రం లోని టి జి టి డబ్ల్యూ యూ ఆర్ జేసీ బాలికల పాఠశాలలలో హాజరు పట్టికలను మరియు ఫుడ్ ప్రావిజన్స్ అయినా వెజిటేబుల్స్ అటెండెన్స్ సంవత్స రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల. కళాశాల స్థాయిలోనే ప్రధాన సబ్జెక్టులో పట్టు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతిరోజు క్రమం తప్పకుండా రివిజన్ చేసుకోవాలని ప్రతి సబ్జెక్టులో లైన్ టు లైన్ చదువుకోవాలని సూచించారు. స్పెషలాఫీసర్ వెంట సంబంధిత ఇంచార్జ్ రజిత మరియు కేజీబీవీలో సౌమ్య, సంబంధిత హాస్టల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## చెరువులోకి చేప పిల్లలు విడుదల

కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవా

ప్రభుత్వ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉప్పరపల్లి పరిధిలోని ఊర చెరువులో



సంఘంపర్సన్ ఇంచార్జ్ జెనిగల అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీతకుమారస్వామిల చేతుల మీదుగా ఆదివారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుండి చేప పిల్లలకు బదులుగా నగదును మత్స్యకారులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలబోయిన సారయ్య, సొసైటీ మాజీ అధ్యక్షుడు ఎలబోయిన వీరభద్రం,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, సంఘం పెద్దమనుషులు అంకిరెడ్డి యాకయ్య, శాగంటి సురేందర్, బోనగిరి ఉప్పలయ్య, బోనగిరి రమేష్, బోనగిరి వీరయ్య, ఉపేందర్, నరసయ్య, యాకస్వామి, లచ్చయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ను సత్కరించిన యూసుఫ్

రఘునాథపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త :

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రఘునాథపల్లి గ్రామ సర్పంచ్‌గా విజయం సాధించిన నూతన సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ దంపతులను ఆదివారం విద్యాసంస్థల అధినేత మహమ్మద్ యూసుఫ్ ఆధ్వర్యంలో సత్కరించారు. యూసుఫ్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గ్రామ ప్రజలకు సేవ చేసే భాగ్యం కలవడం అభినందనీయమని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ రేపు జరిగే ప్రమాణ స్వీకారానికి గ్రామ ప్రజలందరూ రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొల్లం పద్మ, గ్రామ ప్రముఖులు మొహమ్మద్ జహంగీర్ భాష, రఫిక్, దుబ్బాక నర్సింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి స్ఫూర్తి కార్యక్రమం

## -వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పేర్కొన్నారు. ఆదివారం నర్సంపేట లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఆర్డీఓ లు ఉమారాణి, సుమలతో కలసి హాజరైనారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా మానసిక దృఢత్వాన్ని కల్పించే నాలుగు లఘు వీడియోలను ప్రదర్శించి అందులో ఉన్న నీతిని కలెక్టర్ విద్యార్థుల నుండి రాబట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వివిధ సబ్జెక్ఫ లలో వారి పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో



ఇష్టపడి చదవాలన్నారు. ప్రణాళిక ప్రకారం విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో ధైర్యం లోపించడం వలన సరైన విద్యను అభ్యసించలేకపోతున్నారని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయం పట్ల ధైర్యం ప్రదర్శించినప్పుడే విద్యార్థుల్లో నిజమైన సృజనాత్మకత వెలుబడుతుందన్నారు. ఆరోగ్యకరమైన పిల్లలను నిర్మించడానికి, శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించి స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిష్ణాతులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, సమయం స్ఫూర్తి, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడం పై వివరించడం జరుగుతున్నదన్నారు. విద్యార్థి వారి నుండి భయాన్ని తొలగిస్తే వారు మరింత సృజనాత్మకంగా మరియు తెలివిగా తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అంతకుముందు కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురుకులంలో వంట గదులు, స్టోర్ రూమ్‌లను తనిఖీ చేసి మెనూ ప్రకారం పోషకాహారం అందుతుందా లేదా అని పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. కంప్లైంట్ బాక్స్ తెరచి విద్యార్థుల ఫిర్యాదులను పరిశీలించి వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే కంప్లైంట్ బాక్స్ లో వేయాలని విద్యార్థులకు సూచించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత అత్యంత కీలకమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సురేందర్, డీఎల్ పిఓ సంజీవ్ కుమార్ స్థానిక తహశీల్దార్, వార్డెన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామి పథకంలో గాంధీ పేరును తొలగించడం బాధాకరం

## -ఎం.పి బలరాంనాయక్

**మహబూబాబాద్ టౌన్, డిసెంబర్21, ప్రభాతవార్త:**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో మహాత్మగాంధీ పేరును తొలగించడం బాధాకరమని మహబూబాబాద్ ఎం.పి పోరిక బలరాంనాయక్ అన్నారు. దీనికి నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు ఆదివారం స్థానిక గాంధీపార్కులో ఉన్న గాంధీజి విగ్రహం ఎదుట నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ దేశంలో వలసలను నిరోదించడానికి బడుగు, బలహీన వర్గాల కోసం సంవత్సరంలో వంద రోజుల పాటు ఉపాధి కల్పించే విధంగా నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టి 90శాతం నిధులు కేంద్రప్రభుత్వం ఇవ్వగా నేటి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తక్షణమే యాదావిదిగా గాంధీ పేరును చేర్చి స్వతంత్ర్య సమరయోధులకు తగిన గౌరవం ఇవ్వాలని లేనియెడల కేంద్రప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, హెచ్.వెంకటేశ్వర్లు, రాజు, ఖలీల్, రవినాయక్, ఎడ్ల రమేష్, యాదవరెడ్డి, శంకర్‌నాయక్, గుట్టయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నేటి జిల్లా ప్రజావాణి తాత్కలికంగా రద్దు

## -జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



వరదలు, పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొంటున్న నేపథ్యంలో నేడు సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా విపత్తు నిర్వహణపై అవగాహన, సమన్వయం పెంపొందించేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుల విజ్ఞాన యాత్ర

## - ఒత్తిడికి ఉపశమనం,

## ఐక్యతకు బలమైన పునాది !

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపక బృందం ఆదివారం రామప్ప, లక్నవరం ప్రాంతాలకు విజ్ఞాన యాత్రను విజయవంతంగా నిర్వహించింది. నిత్యం తరగతి బోధన, పరిశోధన, పరిపాలనా బాధ్యతలతో మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే అధ్యాపకులకు ఇది సానుకూల విశ్రాంతిని అందించే కార్యక్రమంగా నిలిచింది. కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ విజ్ఞాన యాత్ర ద్వారా అధ్యాపకుల మధ్య పరస్పర స్నేహభావం, సహకారం



మరింత బలపడిందని కళాశాల వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రావు మాట్లాడుతూ, అధ్యాపకుల మానసిక ఆరోగ్యం, వృత్తిపరమైన ఉత్సాహం నిలబడాలంటే ఇలాంటి విజ్ఞాన యాత్రలు అవసరమని అన్నారు. విద్యాబోధన నాణ్యతను మెరుగుపర్చే దిశగా అధ్యాపకులు సృజనాత్మకంగా ఆలోచించేందుకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సహజసౌందర్యం, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలను సందర్శించడం వల్ల స్ఫూర్తి పెరిగి, తిరిగి తరగతులలోకి కొత్త ఉత్సాహంతో అడుగుపెట్టేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ఈ విజ్ఞాన యాత్రలో మొత్తం 25 మంది అధ్యాపకులు పాల్గొని, పరస్పర అనుభవాలను పంచుకోవడంతో పాటు విద్యా, పరిశోధన అంశాలపై అనౌపచారిక చర్చలు నిర్వహించారు. బృందస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞాన యాత్రలను నిరంతరం కొనసాగించాలనే సంకల్పాన్ని కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ వ్యక్తం చేసింది.

# స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటేలో గోల్డ్ మెడల్

**దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



కరాటే తో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందని పాఠశాల చైర్మన్ పోతరాజు రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. హనుమకొండలో గిరిజన భవన్ లో ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటాలోని జూనియర్ కటాస్ విభాగాల్లో అఖిల్, ప్రణవ్, కార్తికేయ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. అమూల్య, విక్రం సిల్వర్ మెడల్స్ ను సాధించారు. సీనియర్ కటాస్ విభాగంలో అరవింద్, సాయి, శివ, సహస్ర బ్లాక్ బెల్ట్ లో కృషిక్ గోల్డ్ మెడల్, పవన్ తేజ సిల్వర్ మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఆడితే అనుకున్న గమ్యం చేరవచ్చు అన్నారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పోతరాజు అనిత, కరాటే మాస్టర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని నారాయణ తండా గ్రామానికి చెందిన లింగంపల్లి జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ అజ్మీర నిర్మల వంశీ పరామర్శించి ఓదాచారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూపాయలు ఐదువేలు, 50 కేజీల బియ్యం అందజేసి మనోధైర్యం కల్పించారు. పరామర్శలో అజ్మీర మంజు నాయక్, బానోతు ప్రేమ్చంద్ తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు చేయడం అలవర్చుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

నెలలో సంపాదించిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించవచ్చని కాకతీయ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు నంగునూరి సాంబయ్య అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కొత్తపల్లి వీరస్వామి మృతి చెందారు. మృతుడు భార్య కొత్తపల్లి కమలమ్మకు కాకతీయ పురుషుల పొదుపు సంఘం పరస్పర సహాయక సహకార సమితి ఆధ్వర్యంలో నగదు అభయనిది, ఇన్సూరెన్స్ బోనస్ పొదుపు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు చేయడం అలవర్చుకుంటే వృద్ధాప్యంలో సుఖంగా ఉండవచ్చన్నారు. ఉపాధ్యక్షులు పుచ్చ స్వామి, డైరెక్టర్లు కొత్తపల్లి రాజయ్య, పెండ్యాల గిరి, పిండం శ్రీనివాస్, నల్ల స్వామి రెడ్డి, కాసు ఐలు మల్లు, మాదాసి పవన్, ఘనకులు గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి రద్దు

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రేపు(సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 29వ తేదీ నుండి యధాతథంగా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## లోకదాలత్ తో కేసుల సత్వర పరిష్కారంజిల్లా జడ్జి శివకుమార్

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**

జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలపై జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకొని రాజీద్వారా కేసుల సత్వర పరిష్కారం పొందవచ్చని కరీంనగర్ జిల్లా జడ్జి శివకుమార్ తెలిపారు. ఆదివారం జాతీయ లోక్అదాలత్ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన



లోకదాలత్ ప్రారంభ కార్యక్రమానికి జడ్జి హాజరై మాట్లాడారు. రాజీ ద్వారా ఇరు పార్టీల వారు తమ కేసులు పరిష్కరించుకుంటే ఇరువురు సంతోషంగా ఉంటారని తెలిపారు. లోక్ అదాలత్ లపై అవగాహన పెంచుకొని ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకొని సమయం డబ్బు వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించబడుతున్నాయని తెలిపారు. సిసిఆర్బి ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజి ద్వారా లోకదాలత్ లో కేసుల పరిష్కరించుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి కే రాణి మాట్లాడుతూ లోక్ అదాలత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు, కక్షి దారులు, బ్యాంకు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## ఆలయానికి భారీ విరాళం...



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ కు చెందిన ఇనుకొండ రాధ మల్లారెడ్డికుమారుడు కోడల్ టీనా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు శ్రీ భక్తా0జనేయ స్వామి ఆలయ ఆవరణలో దేవాలయం శివ పంచాతన దేవాలయం నిర్మాణం కోసం నాలుగు లక్షల పదహారు రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఆ దంపతులను అభినందించారు.

## కరాటే పోటీలలో సిల్వర్ మెడల్స్ సాధించిన పాశం.రిచ్అభిజై

**కాజీపేట్ డిసెంబర్21(ప్రభాతవార్త)**



అంతర్ రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్ సీకోకై షిటో రియు కరాటే అసోసియేషన్ వారు గిరిజన భవన్ లో నిర్వహించిన కరాటే పోటీలలో మాస్టర్స్ మైండ్ స్కూల్ కి చెందిన ఐదో తరగతి చదువుతున్న పాశం.రిచ్అభిజై కటా విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్,తల్లిదండ్రులు

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

### టీ ఎస్ పీ టీ ఏ జిల్లా ప్ర కార్యదర్శి తుడిచర్ల శ్రీనివాస్

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**




విద్యారంగ సమస్యలను ఎ ౦ ట స ే తుండి చిటవరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(టీ ఎస్ పీ టీ ఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి, తిమ్మాపూర్ మండల బాధ్యులు తుడిచెర్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన ఆ సంఘం రాష్ట్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న డి ఏ, బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, యుపిఎస్ లకు జిహెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ,జనరల్ సెక్రెటరీ ఆర్ రోహిత్ నాయక్, జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీలోదిన్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్

### -- తాజా చేరికతో 44 కి పెరిగిన సర్పంచుల సంఖ్య...

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా, తాజాగా వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ దూడపాక



శ్రీవేణి రాజు చేరికతో మరింత బలపడింది. ఈ మేరకు ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన" జాతీయ లోక్ అదాలత్

**"ప్రభాతవార్త సుబేదారి:**

జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్స్ వి.బి.నిర్మలా




గీతాంబ, డా.కె.పట్టాభి రామారావు ఆదివారం రోజు న్యాయ సేవా సదనము భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు.
ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు బి.అపర్ణా దేవి, నారాయణ బాబు, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, జి.రామలింగం మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యా రాణి, డి.సి.పి. ధార.కవిత, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు మరియు కక్షి దారులు పాల్గొన్నారు.
ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 10 బెంచీలను వరంగల్ జిల్లాలో08, నర్సంపేట 02 బెంచీలను ఏర్పాటు జరిగింది.
ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

**దమ్మపేట రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ :10 వేల నగదును దమ్మపేట చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు పోతినేని వెంకట్రావు అందించారు. ఆదివారం మండల పరిధిలోని మందలపల్లి లోని చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని ఈలప్రోలు ఈశ్వర సాయిరాం, మేక భార్గవ్, మల్లెంపల్లి చందన్, వల్లభనేని సాహితి, పునుకొల్లు రిషిత లకు ఒక్కొక్కరికి రూ :10000 వేల చొప్పున రూ :50 వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ చౌదరి వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించి ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలబడాలని ఆకాంక్షి ంచారు.

## విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ క్రీడోత్సవాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్

**ప్రభాతవార్త సుబేదారి;**

ఆదివారం రోజు ఉదయం హనుమకొండ జిల్లా స్థాయి సీనియర్ పురుషులు, మహిళ కబడ్డీ క్రీడోత్సవాలు చింతగట్టులోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు పురుషుల విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో భీమ్ దేవరపల్లి ,హనుమకొండ విజయం సాధించాయి మహిళా విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో హనుమకొండ , ధర్మసాగర్ జట్లు విజయం సాధించాయి ఈ క్రీడోత్సవాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు ఈ క్రీడాకారులు 25 12 2025 న కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల్లో పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ పాల్గొని క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో చక్కని ప్రతిభ కనబరిచి హనుమకొండ జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జాతీయ జట్టులో స్థానాన్ని సంపాదించి ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, సంపత్ రావు, బిన్నీ లక్ష్మణ్ , కందుల సృజన్ , మహమ్మద్ అక్రమ్, శ్రీనివాస్ శంకర్ తోపాటు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను దిగ్విజయం చేశారు

